వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 121 విశాఖపట్నం, 19 ఫిబ్రవరి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కనీవినీ ఎరుగని మహా యజ్ఞమిది





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అతి సనాతనమైన భారత వైదిక చరిత్రలోనే కనీవినీ ఎరుగని మహా యజ్ఞం కురుక్షేత్రలో నిర్వహిస్తుండటం గర్వకారణమని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శంకరాచార్య సంప్రదాయ పీఠాల్లో గుర్తింపు పొందిన విశాఖ శ్రీ శారదాపీఠం దీన్ని పర్యవేక్షించడం, అందులో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని తెలిపారు. కురుక్షేత్ర వేదికగా గుంతి ఆశ్రమం నిర్వహణలో చేపట్టిన శ్రీ లక్ష చండీ మహాయజ్ఞంలో శనివారం శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరూపానందేంద్ర స్వామి పర్యవేక్షణలో యజ్ఞం పరిపూర్ణమవుతుందని అన్నారు. అమ్మవారి ఆదేశం ఉంటే తప్ప ఇంత బృహత్తర కార్యక్రమం చేపట్టడం సాధ్యం కాదని తెలిపారు. యజ్ఞభూమిని సందర్శించినపుడు విశేష అనుభూతి పొందానని, ఖచ్చితంగా జీవితంలో ఎన్నో మార్పులు జరుగుతాయని ఆశిస్తున్నా అని అన్నారు.

**ఏకకాలంలో రుద్రం పలికిన 2200 బ్రాహ్మణులు**

శివరాత్రి పర్వదినం సందర్భంగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠార్చన

(మిగతా 2లో)

## ప్రతిపక్షాల కలయికపై నితీష్ ఆశలు



**పాట్నా:** బీహార్ సీఎం నితీష్ కుమార్ సంచలన కామెంట్స్ చేశారు. 2024 ఎన్నికల్లో విపక్షాలు ఏకమైతే బీజేపీకి 100 సీట్లు కూడా రావు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇదే క్రమంలో విపక్షాల పొత్తులపై కాంగ్రెస్ పార్టీ చర్చలు మొదలుపెట్టాలని సూచించారు.

పాట్నాలో జరిగిన సీపీఐ-ఎంఎల్ జాతీయ సదస్సుకు పలువురు నేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సీఎం నితీష్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం వేచిచూస్తున్నాము. దేశ ప్రధాన మంత్రి పదవిపై నాకు వ్యక్తిగతంగా కోరిక లేదు. మేము మార్పును మాత్రమే కోరుకుంటున్నాము. సమిష్టిగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నాకు ఓకే అని అన్నారు. విపక్షాలను ఏకం చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు రావాలి. భారత్ జోడో వంటి ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన తర్వాత విపక్షాల ఐక్యత విషయంలో కాంగ్రెస్ తొందరగా నిర్ణయం తీసుకోవాలి. గతంలో ఢిల్లీకి వెళ్లి రాహుల్, సోనియాను కలిశాము. విపక్షాలు ఏకమైతే బీజేపీని ఓడించడం సాధ్యమే అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ.. కూటమిలో విభేదాలు ఉంటే సరిచేసుకుంటూ ముందుకుసాగాలని అన్నారు. బీహార్‌లో

(మిగతా 2లో)

## ఉర్రూతలూగించిన మెగా పాటలు పోటీలు

### చిరంజీవి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి కళాపరిషత్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పాటలు పోటీలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. శనివారం ఇక్కడ పౌర గ్రంథాలయం లో కళాపరిషత్ అధ్యక్షులు జి జగదీష్, కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో విజయవాడతో పాటు పలు ప్రాంతాలకు చెందిన కళాకారులంతా పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోటీలో పాల్గొన్న వారంతా వారికి నచ్చిన పాటలు పోటా పోటీగా పాడుతూ వీక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు.. విజేతలకు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తో పాటు న్యాయ నిర్ణేతలు సినీ నటుడు రవితేజ. స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఎం.గోవిందరావు. లోకేష్ లతోపాటు పలువురు విశిష్ట అతిథులు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన చిరంజీవి కళా పరిషత్ పేరిట ఇటువంటి మెగా పాటలు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తన కష్టము తో ఎదిగిన గొప్ప వ్యక్తి మెగా స్టార్ చిరంజీవి అని కొనియాడారు.. గెలుపు వోటములతో సంబంధం లేకుండా పోటీల్లో పాల్గొన్న వారంతా విజేతలుగానే భావించాలన్నారు. కళా పరిషత్ సేవలు మరింత పెంచే విధంగా ముందుకు సాగాలన్నారు.. కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి జిఎస్ రాజు. ప్రముఖ సినీ నటుడు ధనుంజయ్. ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ కళాకారులు నాంచారయ్య. శ్రీకాకుళం రెడ్ క్రాస్ సభ్యులు ఎం కళ్యాణ్. మల్ల మాధవరావు. తదితరులంతా పాల్గొని మాట్లాడుతూ పండగ రోజు మెగా పాటలు పోటీలు నిర్వహించి ఎంతోమంది ఔత్సాహక కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. కళాపరిషత్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పెద్ద ఎత్తున . పలువురు పాల్గొని తమ ప్రతిభను చాటి చెప్పారు. విజేతలుగా. పి రామారావు ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా కోసూరి రాజు ద్వితీయ స్థానం. అపర్ణ, సాయిబాబాలు తృతీయ స్థానాల్లో నిలిచారు.. ఉదయము నుంచి పలు భక్తి గీతాలతో పాటు అనేక సినిమా పాటలు పాడి గాయకులు అలరించారు. అయా కార్య క్రమంలో పెద్ద ఎత్తున వీక్షకులు పాల్గొన్నారు.

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్ కోచ్‌లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, ఆధునిక లింకే హాఫ్మాన్ బుష్ (ఎల్‌హెచ్‌బి) రేక్‌ను ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్టెయిర్ డివిజన్ పరిచయం చేస్తుంది.

1. రైలు నం. 12805 విశాఖపట్నం-లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ 23.02.2023 నుండి అమలులోకి వచ్చేలా ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో నడుస్తుంది.

2. రైలు నెం. 12806 లింగంపల్లి-విశాఖపట్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ 24.02.2023 నుండి అమలులోకి వచ్చేలా ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో నడుస్తుంది.

సవరించిన కంపోజిషన్: ఈ రైళ్లలో ఏసీ చైర్‌కార్-1, చైర్‌కార్-12, జనరల్ సెకండ్ క్లాస్-5, సెకండ్ క్లాస్ లగేజీ కమ్ డిసేబుల్డ్ కోచ్-1 మరియు జనరేటర్ మోటార్ కార్-1తో కూడిన 20 ఎల్‌హెచ్‌బి కోచ్‌లు ఉంటాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ అనుప్ సత్పతి గౌరవనీయమైన కస్టమర్ల మెరుగైన సేవల కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో, ప్రయాణికుల సౌకర్యాన్ని మరియు భద్రతను ఖచ్చితంగా పెంచుతుంది. దీంతో విశాఖపట్నం నుంచి బయలుదేరే 20 జతల రైళ్లను ఎల్‌హెచ్‌బీగా మార్చారు.

## బీచ్ రోడ్‌లో కోటి శివలింగాలకు మహా కుంభాభిషేకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లోకానికి వెలుగులు నింపే ఆ పరమశివుడ్ని శివరాత్రి పర్వదినము రోజు దర్శించుకుంటే అంతకు మించిన ముక్తి దాయకం మరొకటి ఉండదని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బీచ్ రోడ్ లో డాక్టర్ టి సుబ్బరామిరెడ్డి సేవా పీఠం ఏర్పాటు చేసిన కోటి శివలింగాలకు మహా కుంభాభిషేకం కార్యక్రమంలో శ్రీనుబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో కలిసి స్వయంగా శివలింగానికి వీరు అభిషేకం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా

(మిగతా 2లో)

## నగర సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శంకర్ తో కలసి జోడుగుళ్లపాలెం నుండి రాడిసన్ హోటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జి - 20 సదస్సుకు దేశ విదేశాల నుండి దాదాపు 200 మంది అతిథులు వస్తున్నారని వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర సుందరీకరణ పనులు, అటవీశాఖకు సంబంధించిన స్థలాలలోని పనులు అటవీ శాఖ అధికారుల అనుమతితో నిర్ణీత కాలంలోపు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పని గంటలు పనిచేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలంకరణ, పెయింటింగ్ పనులు సుందరీకరణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించడం, మొక్కల ట్రిమ్మింగ్, ఇంజనీరింగ్ పనులు త్వరతగతిన చేపట్టాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాలలో బీచ్ అభివృద్ధి పనులు సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు చిల్లర వ్యాపారులు ఒక క్రమ పద్ధతిలో వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై శ్రీనివాసరావు, సబ్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ధర్మరక్షిత్, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, డిడిహెచ్ ఎం దామోదర రావు, జోనల్ కమీషనర్ కనకమాలక్ష్మి పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఏఎంఓహెచ్ డాక్టర్

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003







తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

(మొదటి పేజీ తరువాయిలు)

## కనీవినీ ఎరుగని మహా యజ్ఞమిది

నిర్వహించారు. యజ్ఞభూమిలో చేపట్టిన ఈ ప్రత్యేక పూజలో 2200 మంది బ్రాహ్మణులు పాల్గొన్నారు. వారంతా ఏకకాలంలో రుద్రం చదువుతుంటే కురుక్షేత్ర ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మార్మోగింది. 8వ రోజు యజ్ఞంలో భాగంగా 6976 చండీ పారాయణ హోమాలను నిర్వహించారు. అలాగే పది వేల సార్లు శివ పంచాక్షరీ హోమాలను కూడా పూర్తి చేసారు. గుంతి మాతతో పాటు పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ప్రతిపక్షాల కలయికపై నితీష్ ఆశలు

ప్రతిపక్షాలు ఐక్యంగా పనిచేస్తున్నాయని తెలిపారు. బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్.. ప్రాంతీయ పార్టీల అభిప్రాయాలను పరగణలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని సూచించారు.

## బీచ్ రోడ్ లో కోటి శివలింగాలకు మహా కుంభాభిషేకం

బీచ్ రోడ్ లో కోటి శివలింగాలని ఏర్పాటు చేసి భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించడం ప్రశంసనీయమన్నారు. అంతేకాకుండా ప్రత్యేక తీర్థ మహోత్సవం ఏర్పాటు ,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, జాగరణ చేసే భక్తులకి ఎంతగానో దోహదం చేస్తాయి అని ఇవి అత్యంత అభినందనీయమన్నారు. సృష్టిలో శివ దర్శనాన్ని మించింది మరోటి లేదన్నారు. రాముడు, కృష్ణుడు సైతం ఆ పరమశివుని పూజించిన ఘట్టాలు నేటికీ మనకు చరిత్రలో ఉన్నాయన్నారు. పరమశివుడి అవతరణే శివరాత్రిగా భక్తులంతా భావిస్తారన్నారు. అటువంటి మహిమాన్వితమైన శివుడిని శివరాత్రి రోజు దర్శించుకుని ప్రజలంతా ముక్తిని పొందాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.

## నగర సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

ఎన్ కిషోర్,,డిసిపి పద్మజ, ఇపిడిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ డి శ్రీనివాసరావు, జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీర్ మత్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న విషజ్వరాలు

**బెంగళూరు:** జ్వరాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. చలి, దగ్గు, ఒళ్లు నొప్పులు, కళ్లు మండడం లాంటి లక్షణాలతో వణికి పోతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మాత్ర సీజనల్ శీతాకాలం నుంచి వేసవికాలానికి మారుతున్నాం.. వ్యాధులు మామూలే అని కొట్టి పారేస్తున్నారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు తదితర జిల్లాలో వైరల్ ఫీవర్స్ బాధితులు పెరిగిపోతున్నారు. జిల్లాల్లో వరుసగా జాతరలు, రాజకీయ నాయకుల సమావేశాల్లో జనం గుమిగూడుతుండంతో వ్యాధులు ప్రబలుతున్నట్లు ఆరోగ్యశాఖాధికారులు అభిప్రాయపడుతున్నారు. చాలా ఏరియాల్లో ఇంటిల్లిపాది బాధితులుగా ఉన్నారు. వ్యాధులతో ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన వారు అధిక బిల్లులు చెల్లించలేక విలవిలలాడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక సతమతమవుతున్నారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి కేసులు అధికంగా పెరుగుతున్నాయి. ఆస్పత్రులకు వెళ్లలేని వారు సొంతంగా మాత్రలు వేసుకుని కాలం గడుపుతున్నారు. కొందరు బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు అధికంగా వ్యాధులకు గురవుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంతంతగానే అందుతోంది. మరికొన్ని చోట్ల అసలు వైద్యులే ఉండడం లేదు. దీనితో రోగులు ప్రాణభయంతో పట్టణాల్లో ఉండే పెద్దపెద్ద ఆసుపత్రులు, క్లీనిక్‌లపై ఆధార పడుతున్నారు. ఇదే మంచి కాలం అన్నట్లు కొందరు డాక్టర్లు రోగులతో డబ్బులు గుంజేందుకు అనవసర టెస్టుల పేరుతో ఫీజులు ఎక్కవ లాగుతున్నారు. కొందరు వైద్యులు మానవత్వంతో రోగులకు వైద్యం చేసి అండగా నిలుస్తున్నారు.

ప్రస్తుతం వైరల్ ఫివర్స్ వచ్చిందేది నిజమే, జాతర్లు, ఉత్సవాలు, ఎన్నికలు, ప్రచారాలు, లాంటి కార్యక్రమాలతో జనం పోగవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. అయితే ప్రాణాపాయం లేదు, మూడు రోజలు జ్వరంతో పాటు నీరసంగా ఉంటుంది. తరువాత ఆరోగ్యం అదే కుదుట పడుతుంది.

# శివసేన నేత ఉద్ధవ్ థాకరేకు ఎన్నికల సంఘం షాక్

**ముంబై:** శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఉద్ధవ్ థాకరే కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. శివసేన పార్టీ పేరును, గుర్తును ఏక్‌నాథ్ షిండే) వర్గానికి కేటాయించింది. శివసేన సింబల్ అయిన విల్లు, బాణం గుర్తును షిండేకు కేటాయిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన తరపున గెలిచిన 55 మందిలో 40 మంది షిండే వెంటే ఉన్నారు. మొత్తం ఎమ్మెల్యేలకు కలిపి 47,82,440 ఓట్లు పోలవగా, షిండే వర్గానికి చెందిన 40 మంది ఎమ్మెల్యేలకు 36,57,327 ఓట్లు దక్కాయి. మొత్తం ఓట్లలో 76 శాతం షిండే వర్గానికి దక్కగా ఉద్ధవ్ వర్గానికి చెందిన 15 మంది ఎమ్మెల్యేలకు 12 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2018లో శివసేన పార్టీ రాజ్యాంగంలో సవరణలను తమకు చూపించలేదని, అవి తమకు సమ్మతం కాదని ఎన్నికల సంఘం వ్యాఖ్యానించింది.మరోవైపు ఎన్నికల సంఘం నిర్ణయాన్ని శివసేన తప్పుబట్టింది. వివాదం సుప్రీం కోర్టులో ఉండగానే బీజేపీ ఒత్తిడి కారణంగా షిండే వర్గానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుందని ఎన్నికల సంఘాన్ని విమర్శించింది. అయితే ఎన్నికల సంఘం నిర్ణయంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ భిన్నంగా స్పందించారు. కొత్త పేరు, కొత్త సింబల్‌తో ప్రజా కోర్టుకు వెళ్తామన్నారు.2019లో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో) శివసేన బీజేపీ పొత్తులో సీట్లు పంచుకుని అధికారం చేపట్టేందుకు కావాల్సిన స్థానాలు సంపాదించారు. బీజేపీకి ఎక్కువ స్థానాలు రావడంతో బాల్ థాకరే సమయంలోనే కుదిరిన పాత ఫార్ములా ప్రకారం ఎవరికి ఎక్కువ స్థానాలు వస్తే వారికే ముఖ్యమంత్రి పీఠమనే విషయానికి ఉద్ధవ్ తిలోదకాలిచ్చారు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి మహావికాస్ అఘాడి ఏర్పాటు చేసుకుని రెండున్నరేళ్లు మహారాష్ట్ర సీఎంగా కొనసాగారు. అయితే హిందుత్వ సిద్ధాంతాలపై ఉద్ధవ్ రాజీ పడటంతో ఆయన భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సీఎం పదవి కోల్పోవడంతో పాటు మెజార్టీ శివసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు శివసేన ఎమ్మెల్యే షిండే జట్టులో చేరిపోయారు. ఉద్ధవ్ ఒంటరివారైపోయారు.

## ఎడ్ల పరుగు పందెం నగదు బహుమతులు విజేతలకు అందజేసిన డిప్యూటీ సియం

**దేవారపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని పలు గ్రామాల దేవాలయాలలో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు.

అనంతరం దేవారపల్లి గ్రామం, రైవాడ రోడ్, పడి చింతల కల్లాలలో లిశ్రీశ్రీశ్రీ దేములమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవాలు సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పరుగు ప్రదర్శనకు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన నగదు బహుమతులను విజేతలకు డిప్యూటీ సియం ముత్యాల నాయుడు అందజేశారు, అలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన కోలాటం, తప్పెడ గుళ్ళు వంటి సంప్రదాయ నృత్యాలను స్థానికులతో కలిసి వీక్షించారు.

ఆదివారం 19 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

**తిథి : బ. చతుర్దశి సా. 04.02**
**నక్షత్రం : శ్రవణం ప. 02.36**
**వర్జ్యం : సా. 06.20 ల 07.48 వ**




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## అప్పన్న సన్నిధిలో దగ్గుబాటి దంపతులు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దగ్గపాటి వెంకటేశ్వరరావు పురందేశ్వరి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి అలయ సహాయ కార్య నిర్వహణాధికారి స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభము ఆలింగణం తదుపరి స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ఈనెల 22న సుప్రీంలో రాజధానుల అంశంపై విచారణ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఫిబ్రవరి 18 నాటికి తొమ్మిదేళ్లవుతోంది. ఇదే రోజున లోక్ సభలో విభజన బిల్లు ఆమోదం పొందింది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్రకు పంపించడం రాష్టపతి అమోదించడం జరిగిపోయాయి. దీంతో 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయి కొత్త రాష్ట్రంగా ఏర్పడింది.

విభజన చట్టం ప్రకారం పదేళ్లపాటు రెండు రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందనే సంగతి తెలిసిందే. అంటే ఇంకో ఏడాది పాటు ఆంధ్రప్రదేశ్ కు హైదరాబాద్ రాజధానిగా ఉన్నట్టే.

మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 22న సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ విభజనపై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఎలా స్పందిస్తుదనేది ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి ఇప్పటివరకు ఈ అంశంపై గత చంద్రబాబు ప్రభుత్వం మౌనంగా ఉంటూ వచ్చిందని చెబుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగేళ్లు అవుతున్నా ఆయన కూడా అంతే మౌనం పాటిస్తున్నారని అంటున్నారు.

దీంతో ఇన్నాళ్లపాటు సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణ నత్తనడకన సాగుతూ వచ్చిందని గుర్తు చేస్తున్నారు. అయితే తాజాగా ఫిబ్రవరి 22న సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనపై వైసీపీ ప్రభుత్వం ఏం చెప్పనుందనేదానిపై ఉత్కంఠ నెలకొంది.

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వాళ్లు ఈ అవకాశాన్ని వైసీపీ ప్రభుత్వం వినియోగించుకోవాలని చెబుతున్నారు. 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు అసలు ఆమోదం పొందలేదని అంటున్నారు. పార్లమెంటు తలుపులన్నీ మూసివేసి బిల్లుకు ఆమోదం లభించిందని తూతూమంత్రంగా ప్రకటించారనే విమర్శలు కూడా ఉన్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఉండవల్లి అరుణ్ కుమార్ రఘురామకృష్ణరాజు జయప్రకాష్ నారాయణతో పాటు దాదాపు 32 మంది సుప్రీంకోర్టులో దీన్ని సవాల్ చేసిన సంగతి తెలిసిందే. తొమ్మిదేళ్లుగా సుప్రీంకోర్టులో విభజన పిటిషన్లు పెండింగులో ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఏదోక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు.

మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదాను ప్రకటించింది. పార్లమెంటు సాక్షిగా ప్రకటించినా ఇప్పటివరకు అతీగతీ లేదు. తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని కుండబద్దలు కొట్టారు. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఏం చెప్పనుందనే దానిపై చర్చ జరుగుతోంది. ఎందుకంటే మరో 14 నెలల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. దీంతోపాటే 25 పార్లమెంటు స్థానాలకు కూడా ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఏం చెబితే ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందో అనే ఆందోళన వైసీపీలో ఉందని అంటున్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఏం చెప్పాలనేదానిపై జగన్ ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోందని చెబుతున్నారు.

# ప్రజారోగ్యం పట్ల ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



**పార్వతీపురం,కొమరాడ, (విశాఖ సమాచారమ్):** మహాశివరాత్రి సందర్భంగా గుంప లో వైద్య సిబ్బంది నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పర్యవేక్షించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన మందులు , పరీక్షల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన భక్తులకు ఆరోగ్యం పరంగా ఏ సమస్య ఉన్నా ముందస్తు జాగ్రత్తగా ఈ శిబిరం ఏర్పాటు చేశారని చాలా మంది ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బి పి , షుగరు , ఆయాసం మొదలగు వారికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారని , అవసరమైన మందులు వైద్య సిబ్బంది అందజేశారని ఆయన తెలిపారు. ఆరోగ్య పరంగా కొంత మంది అడిగిన సందేహాలకు డాక్టర్. జగన్మోహనరావు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి. సుగుణ , వెంకటరమణ , ఆలయ ఈ ఒ ప్రసాద్ , పి హెచ్ ఎన్ విజయ కుమారి , వైద్య సిబ్బంది , దుర్గా ప్రసాద్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



లిస్ట్ ఆఫ్ అవుట్ - పేషంట్ డిపార్ట్‌మెంట్స్ పనిచేయు వారములు వివరములు - కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం

List of Out Patient Departments, King George Hospital, Visakhapatnam

| OPD NO. | NAME OF OPD / | డిపార్ట్‌మెంట్ పేరు | TIMINGS | DAYS |
|---|---|---|---|---|
| 1 | OP REGISTRATION | ఓపి రిజిస్ట్రేషన్ | 8 AM TO 1 PM | MONDAY TO SATURDAY |
| | IP REGISTRATION | ఐపి రిజిస్ట్రేషన్ | 24 HOURS | DAILY |
| 2 | CASUALTY | క్యాజువాలిటీ | 24 HOURS | DAILY |
| 3 | PHARMACY | ఫార్మసీ | 24 HOURS | DAILY |
| | PHARMACY | ఫార్మసీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 4 | DENTAL OP | డెంటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO THURSDAY & SATURDAY |
| 5 | PHARMACY STORE | ఫార్మసీ స్టోర్ | 10 AM TO 5 PM | 10 AM TO 5 PM |
| 6 | EMERGENCY OT | అత్యవసర ఒటి | 24 HOURS | 24 HOURS |
| 7 | INJECTION ROOM | ఇంజక్షన్ రూమ్ | 8 AM TO 2 PM | 8 AM TO 2 PM |
| 8 | NEURO MEDICINE OP | న్యూరో మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 8 | NEURO SURGERY OP | న్యూరో సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CARDIOLOGY OP | కార్డియాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CTVS OP | సి టి వి యస్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY,WEDNESDAY,SATURDAY |
| 9 | GENERAL SURGERY OP | జనరల్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 10 | ORTHOPAEDIC OP | ఆర్థోపెడిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11 | PHYSIOTHERAPY | ఫిజియోథెరపీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11A | AYURVEDIC OP | ఆయుర్వేదిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 12 | UROLOGY OP | యూరోలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 12 | PSYCHIATRY OP | సైకియాట్రీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 13 | X-RAY | ఎక్స్-రే | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 14 | PEDIATRIC SURGERY | పీడియాట్రిక్ సర్జరీ | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | MEDICAL ONCOLOGY OP | మెడికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | RADIO THERAPY | రేడియోథెరపీ | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 14 | SURGICAL ONCOLOGY OP | సర్జికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, SATURDAY |
| 15 | GENERAL MEDICINE OP | జనరల్ మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 16 | ANTENATAL OP | యాంటీనేటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 17 | GYNECOLOGY OP | గైనకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 18 | FAMILY PLANNING OP | ఫ్యామిలి ప్లానింగ్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 19 | PEDIATRICS OP | పీడియాట్రిక్స్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 20 | TB CONTROL | టి బి కంట్రోల్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 21 | IRCU WARD | ఐ ఆర్ సి యు వార్డు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 22 | STD OP | యస్ టి డి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 23 | TRICU | టి ఆర్ ఐ సి యు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 24 | ENDOCRINOLOGY OP | ఎండోక్రినాలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | WEDNESDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY(LIVER)OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ (లివర్) ఓపి | 8 AM TO 2 PM | MONDAY |
| 24 | PLASTIC SURGERY OP | ప్లాస్టిక్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | NEPHROLOGY OP | నెఫ్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, FRIDAY |
| 25 | DERMATOLOGY OP | డెర్మటాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 26 | CLINICAL LABORATORY | క్లినికల్ ల్యాబోరేటరీ | 24 HOURS | DAILY |
| 27 | BLOOD CENTRE | బ్లడ్ సెంటర్ | 24 HOURS | DAILY |
| 28 | CARDIOLOGY WARD | కార్డియాలజీ వార్డ్ | 24 HOURS | DAILY |
| 29 | RADIOLOGY (SCAN) | రేడియాలజీ ( స్కాన్) | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 30 | OPHTHAMOLOGY OP | అప్తమాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 31 | NUCLEAR MEDICINE | న్యూక్లియర్ మెడిసిన్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 32 | ART CENTRE OP | ఎ ఆర్ టి సెంటర్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 33 | DEIC OP | డి ఈ ఐ సి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 34 | ALCOHOL DRUG & DE-ADDICTION CENTRE OP | ఆల్కహాల్ డ్రగ్ & డి-అడిక్షన్ సెంటర్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |

*SUNDAY OP HOLIDAY.
*24 HRS IN-PATIENT CASE SHEETS COUNTER WILL BE AVAILABLE

SUPERINTENDENT
KING GEORGE HOSPITAL
VISAKHAPATNAM

విశాఖ సమాచారమ్
ఆదివారం 19-02-2023

# రమణమహర్షి చెప్పిన సత్యం!

హృత్ స్థలే మనః స్వస్థతా క్రియా।
భక్తియోగ బోధాశ్చనిశ్చితం ?

భావం: కర్మయోగమైనా, భక్తి యోగమైనా, రాజయోగమైనా, జ్ఞానయోగమైనా అన్నీకూడా మనస్సును శుద్ధం చేసి హృదయము నందు నిలుపుట కొరకే అనువిషయం నిశ్చయం. దీనికి తిరుగులేదు.?

అధ్యాత్మిక రంగంలో ఉన్న చాలామందికి తమ లక్ష్యం ఏమిటో తెలియదు. అలా లక్ష్యం తెలియకుండా, గమ్యస్థానం ఏదో తెలియకుండా ప్రయాణం చేసేవారు ఎంతకాలం ప్రయాణించినా ప్రయాణిస్తూ ఉండటమే తప్ప గమ్యస్థానాన్ని చేరి శాంతించటం ఉండదు. "తిక్కలోడు తిరణాలకు పోతే ఎక్కటం దిగటమే సరిపోయింది" అని సామెత. ఆధ్యాత్మిక సాధనలన్నీ ఎందుకోసం నిర్దేశించబడ్డాయో మహర్షి ఈ శ్లోకంలో స్పష్టం చేస్తున్నారు. మనస్సు హృదయంలో చేరి స్వస్థత పొందటమే కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గములన్నింటి యొక్క లక్ష్యము అని ఇక్కడ తెలియజేస్తున్నారు.

అంటే అన్ని ఆధ్యాత్మిక సాధనల యొక్క లక్ష్యం మనస్సు హృదయము నందు స్వస్థత చెందడమే.. ఇక్కడ హృదయము అంటే ప్రత్యగాత్మయే. అంటే జీవునియొక్క నిజ స్వరూపం. జీవుని నిజ స్వరూపమైన ప్రత్యగాత్మ పరమాత్మే. అక్కడ మనస్సు స్వస్థత చెందటమే లక్ష్యం. స్వస్థత అనే పదాన్ని చక్కగా అర్థం చేసుకోవాలి. మనస్సు అనే ఒక కిరణం ఆత్మ నుండి వచ్చినది. ప్రపంచంలో విహరిస్తుంది. కష్టాలు, సుఖాలు అనుభవిస్తుంది. ఎంతకాలమైనా అంతే. ఎప్పుడైతే తనపుట్టిన చోటును, జన్మస్థలాన్ని తెలుసుకొని అటువైపుకు తిరిగి ప్రయాణించి ఆ చోటును (ఆత్మను) చేరి అందులో కలిసిపోతుందో ఇకదాని కష్టాలు, బాధలు అన్నీ అంతం, పరమశాంతి.

అన్ని నదుల యొక్క పరిస్థితి కూడా ఇంతే. నదుల యొక్క జన్మస్థానం సముద్రం. సముద్ర జలం ఆవిరై మేఘాలుగా మారి, చల్లబడి వర్షాన్నిస్తే, ఆ జలం వాగులుగా వంకలుగా మారి, నదులను చేరి ఎన్నో వంపులు తిరుగుతూ ప్రయాణించి, ప్రయాణించి చివరకు సముద్రాన్ని చేరి, అందులో కలిసిపోయి, సముద్రాకారంగా మారిపోతాయి. దానితో పరుగులు అంతం. ప్రశాంతి.

ఉప్పుగల్లు సముద్రం నుండే వస్తుంది. ఎక్కడెక్కడో తిరుగుతుంది. రోళ్ళల్లో వేసి రోకళ్ళ దంచుతుంటే ఎగిరెగిరి పడుతుంది. ఎన్నోకష్టాలు పడి చివరకు తనజన్మస్థానమైన నీటిని చేరితే శాంతి. ప్రశాంతి. అలాగే మనస్సు ఆత్మనుండి బయటకెళ్లి ప్రపంచమంతా తిరిగి ప్రాపంచిక వాసనలతో, ఆలోచనలతో, కర్మలతో అనేక దుఃఖాలు, అలజడులు, ఆందోళనలు చెంది, చివరకు ఆత్మవైపుకు ప్రయాణించి ఆత్మలో కలిసి పోయి, ఆత్మాకారంగా మారితే ప్రశాంతి. ఆనందం.

కనుక హృదయం (ఆత్మ) నుండి కదిలిన మనస్సు ఎంతకాలం ప్రపంచంలో తిరిగినా చివరకు హృదయాన్ని చేరి అందులో నిలిచిపోవాలి. మనస్సు బహిర్ముఖమైతే దుఃఖం. అంతర్ముఖమైతే ఆనందం. ఇలా మనస్సును అంతర్ముఖం చేసి ఆత్మవైపుకు ప్రయాణింపచేసి ఆత్మలో నిలిపి వేయటానికే అన్ని సాధనలు, అన్ని మార్గాలు, అన్ని యోగాలు.

కాబట్టి మనిషి సాధన అనేది మనసును అంతర్ముఖంగా తీసుకెళ్లాలి. అప్పుడే చేస్తున్న ఆధ్యాత్మిక సాధనకు పలితం ఉంటుంది. అలా కాకుండా ఆధ్యాత్మికత పేరుతో ఏదేదో అవలంభిస్తే ఎన్నటికీ ఆ ఆధ్యాత్మిక సంపూర్ణ పలితాన్ని సరైన విధంగా పొందలేరు.

# 22, 23 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ తెలిపారు. అనకాపల్లి జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాల (ఎంహెచ్ స్కూల్) లో శనివారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. అనకాపల్లి పట్టణంలోని ప్రధాన ఉన్నత పాఠశాల (ఎం.హెచ్ స్కూల్) లో రెండు రోజులపాటు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జరుగుతున్న ఎగ్జిబిషన్లో అన్ని ఉన్నత పాఠశాల నుండి ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ముందుగా మండలాల స్థాయిలో ప్రదర్శన ఏర్పాటు చేసి, అక్కడినుంచి ఎంపిక చేసిన పరిశోధనలు జిల్లా స్థాయి ప్రదర్శనలు ప్రదర్శించనున్నామన్నారు. జిల్లాస్థాయిలో ఎంపిక అయిన ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపించమన్నామన్నారు.

జిల్లా విద్యాశాఖలోని అన్ని స్థాయిల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టిగా కృషిచేసి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ కుమార్, విద్యాశాఖ సహాయ సంచాలకులు ఆడారి రవిబాబు, ఎంఈఓ డి దివాకర్, ఏ ఎం ఓ వెంకటేశ్వరరావు, కొణతాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలలో పూజలు చేసిన రత్నాకర్ దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు అనకాపల్లి లోని వివిధ శివాలయాలను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గవరపాలెం శ్రీ పెద్ద రామస్వామి దేవాలయంలో శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారిని, శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ బోగలింగేశ్వర స్వామి వారిని,మెయిన్ రోడ్ లో గల శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారిని,వేల్పులవీధి శ్రీ కాశీ విశ్వనాథం స్వామి వారిని, పిసినిగడ గ్రామంలో స్వయంభు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకొని తదుపరి అన్న సమారాధన కార్యక్రమంను ప్రారంభించారు,వెంకుపాలెం గ్రామంలో శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వనాథ స్వామి వారిని దర్శించుకొని మరియు లక్షలమ్మ జాతర మహోత్సవంను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 81 కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, కొణతాల నీలిమ భాస్కర్, శిలపరశెట్టి బాబి, మళ్ళ రాజా, బొడ్డెడ శంకరరావు, యల్లపు చంద్రమోహన్, కాండ్రేగుల శ్రీరామ్, బొడ్డపాటి చిన్న రాజారావు, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గణేష్ , బుద్ద శివన్నారాయణ, రాపేటి సూరిబాబు, రాపేటి తాతారావు, జేరిపోతుల ధర్మ, దాడి రాము, యల్లపు శ్రీనివాస్, రేబాక మధుబాబు, దొడ్డి రమణ, వేగి దొరబాబు, కోరుబిల్లి ఆరుద్ర, విల్లూరి రాజశేఖర్, కటారి దేవుడు, రెబాక ఇంద్ర కుమార్, బుద్ద శేఖర్, కోయిలాడ నాగు, త్రినాధ్, కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, పెంటకోట సాగర్, దాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తీరుకు నిరసనగా టిడిపి పాదయాత్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** టిడిపి అధినేత శాసనసభ ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల అనపర్తి పోలీసులు శుక్రవారం వ్యవహరించిన తీరును నిరసిస్తూ శనివారం పార్వతీపురం నియోజవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి పార్వతీపురం పట్టణంలో నిరసన పాదయాత్ర నిర్వహించారు.

యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ ఈ వైయస్సార్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగించిన ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు నాయుడు పైకేసులు పెట్టడం ఈ ప్రభుత్వానికి అలవాటని జగన్ పాదయాత్రకు టిడిపి ప్రభుత్వంలో ఆటంకం కలిగిస్తే జగన్ పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు ఈ వైయస్సార్ ప్రభుత్వంలో ప్రతిపక్షాల్ని అన్నిటిని ఏ కార్యక్రమం చేసిన అలాగే యాత్రను అడ్డుకోవాలని ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు అలాగే లోకేష్ చేస్తున్న పాదయాత్ర ప్రజలందరూ సహాయ సహకారంతో ఈ పాదయాత్ర ముందుకు సాగుతుందని తెలిపారు అలాగే రాజ్యంగం విలువలు కాపాడవలసిన పోలీసులు దిగజారి ప్రవర్తించడం సరికాదని సమాజానికి చేటు కలిగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు టిడిపి సీనియర్ నాయకులు గర్భపు ఉదయభాను టిడిపి సీనియర్ నాయకులు దగ్గు మోహన్ రావు మండల టిడిపి నాయకులు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మనబడి నాడు-నేడు తో పాఠశాలల వికాసం



**విజయనగరం:** విద్య మాత్రమే నిజమైన ఆస్తి , విద్య ద్వారానే సామాజికాభివృద్ధి సాధించవచ్చు అనే సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారు. పేదింటి పిల్లు కూడా పెద్ద చదువులు చదివేలా పలు పథకాలను అమలు చేస్తున్నారు. విద్యా వ్యవస్థ లో అనేక సంస్కరణలు చేపట్టి సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. నాడు నేడు పనుల తో పాఠశాలల అభివృద్ధి లో రాష్ట్రం లోనే విజయనగరం జిల్లా నెంబర్ వన్ గా నిలిచింది.

మనబడి నాడు-నేడు తో పాఠశాలల సుందరీకరణ, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనులకు పెద్ద పీట వేసింది ప్రభుత్వం. తొలి దశ లో 223 కోట్ల రూపాయలతో 1057 పాఠశాలలను పిల్లలు బడి లోనే ఉండాలి అన్పించేలా ఆహ్లాదకరంగా తీర్చి దిద్దారు. రెండవ విడత లో నాడు నేడు క్రింద 89 అంగన్వాడీ కేంద్రాలను, 357 ప్రైమరీ పాఠశాలలను, 72 అప్పర్ ప్రైమరీ పాఠశాలలను 201 సెకండరీ స్కూల్స్ ను 17 జూనియర్ కళాశాలలను ఒక డైట్ కళాశాలతో కలిపి 737 విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో పనులు ప్రారంభించడం జరిగింది.

**రెండో విడత ప్రధాన్యతాంశాలు:**

మొదటి విడత లో 10 కాంపోనంట్స్ కు ప్రాధాన్యత నివ్వగా రెండవ విడత లో మరో రెండు కాంపోనంట్స్ ను చేర్చి 12 కాంపోనంట్స్ కు ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అదనంగా కిచెన్ షెడ్స్ నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణాలను చేర్చారు. వీటి తో పాటు మొదటి విడత లో నున్న రన్నింగ్ వాటర్ సదుపాయం తో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుద్దీకరణ , ఫాన్స్, ట్యూబ్ లైట్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఫర్నిచర్,పాఠశాలల పెయింటింగ్స్, భవనాలకు మరమ్మత్తులు, ఆకుపచ్చ సుద్ధ బోర్డు లు , ఇంగ్లీష్ లాబ్స్, ప్రహరీ గోడల నిర్మాణాలు, వంట గది ఏర్పాటు తదితర పనులకు ప్రాధాన్యత నిస్తున్నారు.

**2వ విడత కు రూ. 231 కోట్లు అంచనా :**

రెండవ విడత క్రింద 737 విద్యా సంస్థల్లో 1670 పనులకు గాను చేపడుతున్న పనులకు రూ. 231 కోట్లు అంచనా వేసారు. వాటిలో 1160 అదనపు తరగతి గదులు ఉండగా అందుకోసం 120 కోట్ల రూపాయలను కేటాయించారు. నీటి సౌకర్యం తో మరుగుదొడ్లు, విద్యుత్ , ఫ్యాన్ లు ఏర్పాటు, తాగు నీరు, విద్యార్థులకు ఫర్నిచర్, భవన మరమ్మతులు, పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డ్ లు, ఇంగ్లీష్ లాబ్స్, కిచెన్ షెడ్స్, అంగన్వాడీ కేంద్రాలు వంటి 603 పనులకు 107.76 కోట్ల రూపాయలను అంచనా వేసారు. అదే విధంగా 61 ప్రహరీ నిర్మాణాలకు పరిపాలనా ఆమోదం క్రింద 3.34 కోట్లను అంచనా వేసారు.

**రివాల్వింగ్ ఫండ్ 15 శాతం విడుదల :**

1670 పనులకు గాను 1590 పనులు 95.2 శాతం పనులు పురోగతి లో ఉన్నాయి. నిర్మాణ పనులకు అవసరమైన సిమెంట్, ఇసుక కోసం ఇప్పటికే పేరెంట్స్ కమిటీ కు 15 శాతం రివాల్వింగ్ ఫండ్ క్రింద 45.90 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది . సి.ఎఫ్.ఎం.ఎస్ లో మరో 24 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయి. మార్చ్ నెల లోపల ఈ బిల్లుల చెల్లింపులు జరిగే అవకాశం ఉన్నందున పనులు వేగంగా జరుగుతున్నాయి. . సిమెంట్ , ఇసుక కొరత లేకుండా పనుల పర్యవేక్షణ జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఆధ్వర్యం లో జరుగుతోంది. . ఇప్పటికే పనులు చక చకా సాగుతున్నాయి.

**మొదటి విడత లో మిగిలిన నిధులను సర్దుబాటు చేస్తున్నాం**

నాడు నేడు రెండవ విడత పనులను ఎట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ నాటికి కు పూర్తి చేస్తాం . పూర్తి నిధులు విడుదల అయ్యే లోపల మొదటి విడత లో మిగిలిన నిధులను సర్దుబాటు చేసి ఎక్కడెక్కడ అత్యవసరం ఉందొ అక్కడ ఖర్చు చేస్తాం. సిమెంట్, ఇతర మెటీరియల్ కోసం ఈ నిధులు ఖర్చు చేస్తాం . పనుల క్వాలిటీ లో రాజీ పడే ప్రసక్తే లేదు. వేగంగా జరిగేలా కార్యాచరణ తయారు చేసాం. ప్రతి వారం పను పురోగతిని సమీక్షిస్తూ వేగంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం.

# మహాశివరాత్రి పూట నంది విగ్రహానికి శివుడికి మధ్య అడ్డుతెరా ?

## ఏంటి ఈ అపచారం అంటున్నా భక్తులు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో చీమలపాడు పంచాయతీ కళ్యాణ లోవ లో వెంచేసి ఉన్నా కళ్యాణ పోతురాజు, పెద్దింటమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఈరోజు నుండి ప్రారంభం అయ్యాయి.మూడు రోజులు పాటు అంగరంగ వైభవం గా ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలు కీ రెండు లక్షల పై బడి భక్తులు వస్తారని అంచనా ఇందులో భాగం గా ఈరోజు పోతురాజు బాబు (శివలింగం ) నంది విగ్రహం కి మధ్య అడ్డు గా ఒక పరజ కట్టారు.మనుషులు కూడా శివలింగం కీ నందీశ్వరుడు విగ్రహం కీ మధ్య అడ్డు ఉండకూడదు అని శాస్త్రం చెబుతుంటే మహా శివరాత్రి పర్వదినం రోజు నందీశ్వరుడు విగ్రహం కీ శివలింగం కి మధ్య ఒక తెర కట్టడం ఏంటి అని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శివలింగం దర్శనం కి ముందు గా నంది చెవిలో తమ కోరికలు చెప్పుకొని తదుపరి నందీశ్వరుడు కొమ్ములు మధ్య నుండి శివుని దర్శనం చేసుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం.ఇంతకీ ఆ తెర ఎందుకు కట్టారని తెలియాల్సి ఉంది.

# ఫ్రెండ్ ఫర్ లైఫ్ సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట పోస్ట్ ఆఫీస్ దగ్గర లో ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ సేవ సంఘం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పురస్కరించుకొని ఈరోజు ఉదయం నుండి ప్రజలు కు మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఏ. సంతోష్, ఏ. శివకేశవ, శ్రీను, శరత్ కుమార్,శివ అరుణ్, వెంకటేష్ తదితరులు పాలుగోన్నారు. ఈ కార్యక్రమం రేపు కూడా చేస్తునట్టు సంఘం సభ్యులు తెలిపారు.

# ఇండియన్ మిలటరీ కాలేజీలో అడ్మిషన్లకు ప్రకటన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరాలనుకునేవారికి సదరు సంస్థ గుడ్ న్యూస్ చెప్పంది. డెహ్రాడూన్ లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ (ఆర్ఐఎంసీ)లో ఎనిమిదో తరగతి (2024 జనవరి సెషన్) ప్రవేశాలకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, వైవా, మెడికల్ పరీక్ష ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు 01-01-2024 నాటికి గుర్తింపు పొందిన పాఠశాల నుంచి ఏడో తరగతి ఉత్తీర్ణులు/చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 15 వరకూ దరఖాస్తుకు అవకాశం ఉంది. నోటిఫికేషన్ తో పాటు మరిన్ని వివరాలు rimc.gov.in వెబ్ సైట్ లో ఇండియన్ మిలటరీ కాలేజీలో పొందు పరిచింది. మిలటరీ కాలేజిలో చదువు అభ్యసించాలనుకునేవారికి ఇదొక సువర్ణ అవకాశంగా చెప్పొచ్చు..

# బ్రహ్మకుమారీస్ శ్రీహరిపురం వారి ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమశివుడు ఆశీస్సులు ప్రజలందరిపై చల్లగా ఉండాలని వేడుకుంటూ, బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో పరమాత్ముని భక్తి భావంతో సేవించి ముక్తి, ఆయురారోగ్యాలు ప్రజలందరికీ ప్రసాదించాలని ఆ శివయ్యను ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తి తో వేడుకోవడం జరిగింది

తదుపరి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో వెంచేసియున్న శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి శివాలయంలో పూజలు అందుకోవడం జరిగింది

60వ వార్డు పార్టీ నాయకులు ఆడారి హరీష్ గారు ప్రమాదవశాత్తు గాయపడినందున పరామర్శించి, త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో గతంలో వలె చురుకుగా పాల్గొవాలని కోరుకుంటూ వాళ్ళ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా ఏదైనా కష్టం ఉంటే నేనున్నానని భరోసా కల్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, బోగవెళ్ళి నాగభూషణం, 61 వార్డు ఇంచార్జ్ దాడి సత్యనారాయణ, 90 వార్డు నాయకులు నమ్మి శ్రీను గారు,సీనియర్ నాయకులు గుల్లల బాబురావు, పొట్టి మూర్తి, రాయపరెడ్డి అనిల్, సంతోష్, నూక రెడ్డి, హనుమంతరావు గారు సచివాలయ కన్వీనర్లు గృహప్రతులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# గాంధీనగర్‌లో ప్రత్యేక పూజలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శనివారం 51 వ వార్డు గాంధీ నగర్-2 యువ సేన సంఘం వారు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పార్వతి సమేత అమృత లింగేశ్వర స్వామి స్పటిక లింగ శివాలయం హరి హర క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న లి51వ వార్డు కార్పొరేటర్ శ్రీ రెయ్యి వెంకట రమణ గారులి అనంతరం స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ట దమయంతి, శ్యామ్, గణేశ్, వినోద్, ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శనివారం మహా శివరాత్రి వేడుకలు సందర్భంగా పేరంటలపాలెం గ్రామంలో దక్షిణ కాసీవిశ్వేశ్వర స్వామీ వారిని దర్శించుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్ గారు మండల తెలుగు యువత అధ్యక్షులు సిదిరెడ్డి సూర్యనారాయణ గారు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బుదిరెడ్డి గంగయ్య గారు, బద్ది గోవింద గారు, కరణం గోవింద, చెట్టుబిల్లి అప్పలనాయుడు, సిదిరెడ్డి ప్రసాద్, మరియు పేరెంటాలపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్‌బీ కోలనీలో బ్రహ్మకుమారీల ఆధ్యాత్మిక సభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెచ్.బి కాలనీలో ఉన్న ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 87వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగిన ఉత్సవాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు.

ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం విశిష్టతను రమక్క శ్రీ కె.కె రాజు గారికి వివరించారు.ఈ సందర్భంగా కె.కె రాజు గారు బాబా మందిర్ లో కొద్ది సేపు మెడిటేషన్ చేశారు.అనంతరం కె.కె రాజు గారు మాట్లాడుతూ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు చెప్పారు.మంచి దైవంతో సమానమని, ప్రతీ మనిషి లో దైవత్వం ఉంటుందన్నారు ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయిన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి రమా,నారాయణ మూర్తి, సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేయాలని కోరుతూ 87వార్డు లో ఎన్నికల ప్రసారము జరిగింది.

ఈరోజు 87 వార్డ్ లో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాలు మేరకు వైస్సార్సీపీ ఉమ్మడి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంమ్మెల్సీ ఎన్నికల ప్రచారం భాగంగా 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రులా శాసనమండలి అభ్యర్థి గా పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్‌కి మొదటి ప్రాథన్యత 1 ఓటు వేసి అయినని గెలిపించాలని కోరుతూ ఇంటికి వెళ్లి కలిసి ప్రచారం చేసారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని కోరారు.

వార్డు ప్రెసిడెంట్ బొడ్డ.గోవింద్, చిత్రాడ. వెంకటరమణ, పిన్నింటి. సంతోష్, చిత్రాడ. రాజు, ఆడారి.శ్రీను,డి.రామిరెడ్డి, యల్. ఐ. సి. నాయుడు, గెద్దాడ.నాగరాజు, చిత్రాడ.బాలకృష్ణ,ప్రసాద్, యమ్.వాసు,వై. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇండోనేషియాలో భూకంపం

**జకార్తా:** ప్రపంచ వ్యాప్తంగా భూకంపాలు హడలెత్తిస్తున్నాయి. ఇటీవలే టర్కీ-సిరియాలో పెను భూకంపం వేలాది మందిని బలితీసుకున్న విషయం తెలిసిందే. మరోసారి సిరియాలో భూకంపం సంభవించింది. తాజాగా, ఇండోనేషియాలోని మలుకు ప్రావిన్స్‌లోని తనింబర్ దీవుల్లో గురువారం 6.4 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భూకంప కేంద్రం 97 కిలోమీటర్లు(60.27మైళ్లు) లోతులో ఉన్నట్లు ఇండోనేషియా జియోఫిజిక్స్ ఏజెన్సీ తెలిపింది. అయితే, సునామీ వచ్చే అవకాశం ఏమీ లేదని పేర్కొంది. భూ ప్రకంపనలు చోటు చేసుకోవడంతో నివాసాల నుంచి జనం వీధుల్లోకి పరుగులు తీశారు. ఇప్పటి వరకు ఈ భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు.

వాయువ్య సిరియాలోని ఇడ్లిబ్ ప్రావిన్స్ లో గురువారం రాత్రి 5.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం 10.47 గంటలకు సంభవించిన భూకంప కేంద్రం 18.8 కిలోమీటర్ల లోతులో ఉంది. ఇది నేమ్ సేక్ ప్రావిన్స్ రాజధాని ఇడ్లిబ్ నగరానికి 61 కిలోమీటర్ల దూరంలో ఉంది.

సిరియా రాజధాని డమాస్కస్, ఉత్తర ప్రావిన్స్ అలెప్పోలో భూకంపం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. భూకంపం కారణంగా తీర ప్రాంత ప్రావిన్స్‌లోని స్థానిక ప్రజలు తమ భవనాల గోడల నుంచి దుమ్ము పడిపోవడాన్ని గమనించి భయంతో వెంటనే వీధుల్లోకి పరుగులు తీశారు. కొందరు ఫోన్ ద్వారా వార్తల సంస్థలకు తెలియజేశారు.

ప్రకంపనల తర్వాత అనేక మంది సిరియా ప్రజలు వీధుల్లోకి వచ్చారు. మళ్లీ ప్రకంపనలు చోటుచేసుకుంటాయనే భయంతో గంటలపాటు వీధుల్లోనే గడిపారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభించలేదని సమాచారం. కాగా, ఫిబ్రవరి 6న టర్కీ, సిరియాలో 7.7 సంభవించిన భారీ భూకంపంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు 41వేల మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. వేల సంఖ్యలో క్షతగాత్రులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ రెండు దేశాల్లో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అనేక మృతదేహాలు ఇంకా బయటపడుతూనే ఉన్నాయి.

# నూతన వేతన సవరణ సంఘాన్ని నియమించాలి




**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** సి.పి.యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రనరుద్ధరించాలని, 12 వ వేతన సవరణ సంఘన్ని నియమించాలని పెండింగ్ డి.ఎ లను విడుదల చేయాలని, పి.ఎఫ్, ఎ.పి.జి.ఎల్.ఐ లోన్లు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గార మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకుమహంతి నవీన్ కుమార్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా పునరుద్ధరిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీకి జీతం ఇవ్వాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, ఫైనల్ పేమెంట్లు మరియు లోనులు తక్షణమే విడుదల చేయాలని, 12 వేతన సంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సనపల సుధాసాగర్ కు మెమోరాండం అందజేశారు. ఈ నిరసన కార్య క్రమంలో గార మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్టి త్రినాధరావు, వాసుపల్లి రామారావు మరియు ఉపాధ్యాయులు కందివలస రామారావు కంచరాన గోపాలరావు, వేణుగోపాలరావు, బాబూరావు, సందుల శంకరరావు, గురుమోహన్ ప్రసాద్, గోవిందరావు, క్రిష్టారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు





**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మాస శివరాత్రి నీ పురస్కరించుకొని శివాలయాల్లో శివనామస్మరణతో శివాలయాలు అన్ని మార్మోగాయి. మాస శివరాత్రి సందర్భంగా భక్తులు వేకువ జామున నుంచే నదులలో, సెలయేరులలో, బావుల వద్ద స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో కైవశాత్రాలైన శివాలయాల్లో దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అడ్డాపుసేలా, పెద బొండపల్లి, పుత్తూరు, వెంకంపేట పార్వతీపురం, నర్సిపురం తదితర పలు గ్రామాల్లో శివాలయాల్లో ఉదయం నుంచి భక్తులు బారులు తీరే శివుని విగ్రహాలు దర్శించుకుని శివ నామస్మరణతో శివాలయాలను మారుమోగాయి. అయితే ఆలయ భక్తులతో పంచామృత్ అమృతాభిషేకాలు, శైవ ఆగము, నారికేల అభిషేకం, బస్మాభిషేకం, పలు రకాల పుష్పాలతో శివలింగాలకు పూజ చేశారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పూజారి కాపారపు వెంకటరమణ, బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద సుమారు 5000 మందికి అన్నదాన సమారాధన చేపట్టారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్వతీపురం జిల్లా ఎస్పి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే ఆలయాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బార్కెట్లు, తాగునీరు, ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. మరికొన్ని ఆలయాల వద్ద పులిహోర ప్రసాదం, మజ్జిగ ప్యాకెట్లు తదితర వాటిని భక్తులకు అందజేశారు. ఆలయ కమిటీ దారులు ఎప్పటికప్పుడు భక్తులకు అందుబాటులో కావలసిన సహాయ సహకారాలలో అందజేశారు. అదే శివాలయం వద్ద కండ్లు మిరమెట్లు గొలుపే దీపారాధనలు లైటింగ్ తో భక్తులలో ఆకట్టుకునే ఆనందంపజేస్తున్నాయి. మరికొన్ని ఆలయాలు వద్ద రాత్రిపూట భక్తులు జాగారం ఉండేందుకు పలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ప్రజారోగ్యం మెరుగు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటివద్దకే వైద్యం అందించి ప్రజా ఆరోగ్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. వీరఘట్టం మండలం చలివేంద్రి గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఎంత మందికి వైద్యం అందించింది, ఏ ఏ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నది, అందుబాటులో ఎంత మేరకు మందులు నిల్వ ఉన్నవి అనే విషయాలను వైద్యులను అడిగితెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎ.ఎన్.ఎమ్ లు నిర్వహించిన సి.డి, ఎన్ సి డి సర్వే వివరాలను పరిశీలించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరం వద్ద రోగులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇంటి వద్దకే వైద్యం చేరువ చేయాలన్న మంచి దృక్పథంతో ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రజలు వైద్య పరీక్షలకు ముందుకురావాలని, తద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, సోకిన జబ్బులను గుర్తించి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. ప్రజలు ఆరోగ్యం శ్రద్ధవహించాలని సూచించారు. ఆరోగ్యకర గ్రామాలుగా రూపొందించేందుకు అందరిపైనా బాధ్యత ఉందని గుర్తుచేశారు.

లిఅంగన్వాడీ కేంద్రం పరిశీలించిన కలెక్టర్.

వీరఘట్టం మండలం నడిమికెళ్ళ గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని ఎంతమంది చిన్నారులు,గర్భిణీలు, బాలింతలకు పౌష్టికహారం అందిస్తున్నది అడిగితెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడుతున్న అభూరి రామలక్ష్మికి పౌష్టికాహారం అందివ్వడం రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరిగిందని తెలపడంతో అంగన్వాడీ కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు రక్తహీనత వలన కలిగే ఇబ్బందులను విస్తృతంగా అవహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని సరుకుల నిల్వతోపాటు వండిన వంటకాలను, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయం పరిధిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. బి.జగన్నాధ రావు, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ పార్వతీ, ప్రోగ్రాం అధికారి డా.ఎమ్.వినోద్, ఇన్ ఛార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరీ, వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రకాశం, (విశాఖ సమాచారమ్):** గిద్దలూరు శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి

ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంనకు సుమారు ఒక కి.మీ దూరాన, సగిలేరు వాగు ఒడ్డున ప్రాచీన శివాలయంను దర్శించగలం. స్వామిని శ్రీ పాతాళ నాగేశ్వరుడుగా కొలుస్తారు.

రాష్ట్రంలో 8 నాగేశ్వర ఆలయాలున్నాయి. వీటిలో శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయం ఒకటి. ఇక్కడి స్వామి స్వయంభూ లింగము. శివ లింగము దక్షిణాభి ముఖంగా ఉంటుంది. దక్షిణామూర్తి గురు గ్రహాధి పతి. పూర్వం స్వామిని సిద్ధలు సేవించి, సిద్ధలు పొందినారు. నాడు ఆలయ ప్రాంతం సిద్ధలూరుగా పిలిచేవారు. నాటి సిద్ధలూరు ప్రాంతం నేటి గిద్దలూరు పట్టణంగా ఎదిగినది.

శ్రీ పాతాళ నాగేశ్వర ఆలయం కేతు గ్రహరాదనకు శ్రేష్టం. కేతు గ్రహ పీడతలుకు శాంతులు, జపములు మొదలగునవి నిర్వహించుతారు. ఆలయ ప్రవేశం తూర్పు & ఉత్తర ద్వారాలు నుంచి జరుగుతుంది. ప్రాకార మండపం నందు పార్వతీ దేవి సన్నిధి తూర్పు అభిముఖంగా ఉన్నది. ఇచ్చట సిద్ధి గణపతి, నందీశ్వరుడు, కాల భైరవుడు (లింగ రూపం) మొదలగునవి దర్శించగలం.

ప్రాకార మండపంనకు కొంత పాతాళం నందు భీమ లింగము ఉత్తర అభిముఖంగా దర్శనమిస్తుంది. భీమ లింగమునకు మరికొంత పాతాళం నందు శ్రీ పాతాళ నాగేశ్వర లింగము దక్షిణ అభిముఖంగా ఉంటుంది. ఇది స్వయంభూ మూర్తి. ఇక్కడి ఆలయమునందు ప్రతి నిత్యం అర్చనలు, అభిషేకాలు జరుగుతాయి. మహాశివరాత్రి సందర్భముగా కళ్యాణం, గ్రామోత్సవం నిర్వహించుతారు.

లింగోద్భవ కాలము నందు గర్భాలయం యొక్క ఉపరితలం నుండి జారిన నీటి దారలు, శ్రీ పాతాళ నాగేశ్వర లింగమును అభిషేకించుతాయి. దీనిని దేవతల అభిషేకంగా చెప్పుచుంటారు.

గుంటూరు - గుంతకల్ రైలు మార్గములో గిద్దలూరు ఉంది. గిద్దలూరు రైల్వే స్టేషన్ నుంచి ఆలయంకు ఆటోలు దొరుకుతాయి. ప్రకాశం జిల్లా లోని అన్ని ప్రాంతములు నుంచి గిద్దలూరుకు బస్సులు ఉంటాయి. గిద్దలూరు RTC బస్ స్టాండ్ నుంచి ఆలయంకు ఆటోలు దొరుకుతాయి.

# ఏ.ఆర్.టి మందులు వాడాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హెచ్. ఐ.వి బాదితులు ఏ.ఆర్.టి మందులు వాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. సేఫ్ కేర్ సెంటర్ లో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగన్నాధ రావు మాట్లాడుతూ హెచ్. ఐ.వి పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండ మందులు తీసుకోవాలని అన్నారు. ఎయిడ్స్ నివారణ చర్యలు పై సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు సూచనలు ఇచ్చారు . ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. శ్యాం కుమార్ మాట్లాడుతూ జిల్లా లో హెచ్. ఐ.వి వ్యాప్తి తగ్గిందని వివరించారు. 2022-23 లో 0. 05 పాజిటివిటీ నమోదు అయిందని, గర్భిణీ స్త్రీలు తప్పకుండ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని , పుట్టే బిడ్డకు వ్యాధి సోకకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.ఏ.ఆర్. టి వైద్యాధికారి డా.జగదీశ్ హెపటైటిస్ బి వాక్సిన్ 208 మందికి ఇచ్చామని , ప్రతిరోజూ 20-25 మందికి వాక్సిన్ వేస్తున్నామని తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా సమన్వయ కర్త సాక్షి గోపాల్, నెట్వర్క్ ప్రెసిడెంట్ పద్మ ,లింక్ వర్కర్స్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కళ్యాణ పోతురాజు జాతర



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో చీమలపాడు పంచాయతీ కళ్యాణ లోవ లో వెంచేసిన ఉన్న పోతురాజుబాబు , పెద్దింటమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం మొదటి రోజు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగిందని మండలం కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, ఎంపీపీ పైల రాజు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా చోడవరం నియోజకవర్గం శాసన సభ సభ్యులు కరణం ధర్మ శ్రీ అదేశాలు మేరకు ఈరోజు ఆలయ ప్రాంగణం లో ఉదయం 10 గంటల నుండి కూడా మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు తెలిపారు. సుమారు అరవై వేలు మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. అలాగే భక్తులు కు మజ్జిగ పంపిణీ చేసినట్టు తెలిపారు.నీటి లోకి ఎక్కువ దూరం వెళ్లకుండా భారీకెట్లు ఏర్పాటు చేశామని సుమారు ఇరవై మంది గజ ఈతగాళ్ళు ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే ఫైర్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమం లో మండలం ఎంపీపీ పైల రాజు, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, కో - ఆప్షన్ ఎంపీటీసీ గాలి రమణ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఈ జాతర లో పాల్గొన్నారు.

# ఆఫ్ షోర్ ప్రోజెక్ట్ పెండింగ్ పనులపై దృష్టి సారించాలి



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని మహేంద్ర తనయ ఆఫ్ షోర్ ప్రోజెక్ట్ ( రేగులపాడు రిజర్వాయర్) పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆఫ్ షోర్ ప్రోజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆఫ్ షోర్ ప్రోజెక్ట్ క్రింద రామకృష్ణాపురం, చీపురుపల్లి, గోపివల్లభాపురం గ్రామాల నిర్వాసితు లకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. అయితే ఆర్ అండ్ ఆర్ క్రింద ఆయా గ్రామాల్లో చేపట్టవలసిన మౌలిక వసతులు,ఇతర సదుపాయాలపై ఏ.పి.ఈ. డబ్ల్యు. ఐ.డి.సి, ఆర్.డబ్ల్యు. ఎస్.,నెడ్ క్యాప్, టెక్కలి ఆర్.డి.ఓ మరియు ఏ.పి.ఈ. పి.డి.సి.ఎల్ శాఖల ద్వారా 38 పనులు అప్పగించడం జరిగిందన్నారు. అందులో ఇప్పటివరకు 13 పనులు పూర్తికాగా, 25పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీలతో మాట్లాడి పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ బిల్లులపై కూడా దృష్టి సారించాల్సి ఉందని కలెక్టర్ తేల్చిచెప్పారు. జిల్లాలో ఆఫ్ షోర్ కోసం చేపట్టవలసిన పెండింగ్ పనులకు సంబంధించి అవసరమైన నిధులు, పెండింగ్ బిల్లుల అంచనాలను శుక్రవారం నాటికి తమకు సమర్పించాలన్నారు. సబ్ కలెక్టర్, రెవెన్యూ, ఏ.పి. ఈ.డబ్ల్యు.ఐ.డి.సి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పెండింగ్ బిల్లులపై దృష్టి సారించాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ సంయుక్త కలెక్టర్ బి.నవ్య, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ డా.జి.జయదేవి, వంశధార పర్యవేక్షక ఇంజినీర్ డోల తిరుమలరావు, ఇతర అధికారులు, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన మత్స్యగుండం



అరకులోయ, (విశాఖ సమాచారమ్): నేటి మహాశివరాత్రి శుభ సందర్భంగా పచ్చని తోటలు. గల గలా సవ్వడి చేస్తూ ముందుకు సాగే నీటి ప్రవాహాల మధ్య.. కొండరాయిపై గంగా సమేత పరమేశ్వరుడు కొలువై ఉన్న మత్స్యగుండం పరమేశ్వరుని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న మన అరకు శాసనసభ్యులు శ్రీ చెట్టి ఫాల్గుణ ఈ సందర్భముగా అరకు శాసనసభ్యులు. మాట్లాడుతూ మన్యం కొండల్లో మత్స్యలింగేశ్వరుడు కొలువై ఉండడం ఆదివాసి గిరిజన ప్రజల అదృష్టమని గిరిపుత్రుల ఆచార, వ్యవహారాలే కాదు.

వారు కొలిచే దేవుళ్ల విషయంలోనూ ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సహజ సిద్ధమైన ప్రకృతి అందాల మధ్యలో ఉన్న ఈ ఆలయానికి అంతే విశిష్టమైన చరిత్ర ఉందని హుకుంపేట మండల పరిధిలోని మఠం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న మత్స్యగుండంలో వేల సంవత్సరాల కిందటి నుంచి నాగరికత ఉన్నట్టు చరిత్ర చెబుతోందని మహాశివుని అనుగ్రహం గిరిజన ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ యొక్క శివరాత్రి మహోత్సవము శుభ సందర్భంగా విచ్చేసే యావన్మంది భక్తులు భక్తిశ్రద్ధలతో శివ పరమేశ్వరుడిని పూజించుకుని సుఖంగా మీ యొక్క గమ్యస్థానాలు చేరాలని అలాగే ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా పహారకాస్తు ఈ యొక్క శివరాత్రి మహోత్సవము విజయవంతం చేయగలరని పోలీస్ శాఖ వారికి ఆలయ కమిటీ వారికి కోరిన అరకు శాసనసభ్యులు ఉన్నారు.

# పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో నగర మేయర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంచి విద్యా, క్రమశిక్షణ బోధనలతో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల దేనిని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆమె మధురవాడ శిల్పా రామం జాతర వద్ద ఉన్న మధురవాడ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మే యర్ మాట్లాడుతూ విద్యార్థులను మంచి క్రమశిక్షణతో విద్యా బోధన అందించి తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపా ధ్యాయులు వారి తల్లిదండ్రులలతోనని, విద్యార్థి దశ నుండే వారిలో మంచి చెడు రెండు తెలియజేయాలని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్రంలో ప్రతి పాఠశాలను నాడు - నేడు క్రింద అభివృద్ధి చేశారని, వారి కొరకు పౌష్టికాహారం బ్యాగులు బట్టలు మొదలైనవి ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

30 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు నేడు ఎన్నో రంగాలలో ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని కొని యాడారు.

ఇటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి ఇతర ఉపాధ్యాయులకి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనను ఆమె వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలలు కె ఎస్ ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి మురళి మనోహర్, పూర్వపు ప్రిన్సిపల్ ఏయూ లా కాలేజ్ ప్రొఫెసర్ డిఎస్ఎన్ సోమయాజులు, ప్రిన్సిపల్ జి ఉషాశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో బాలిక వసతి గృహం పరిశీలన



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశముల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా వారి సూచనలకు అనుగుణంగా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు నేడు సీతంపేటలో 8 బాల బాలికల వసతి గృహములను సందర్శించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రతి వసతి గృహంలోనూ స్టాక్ కూరగాయలు వంట సామాగ్రి వంట వండే విధానం స్కూల్ టీచర్ల పనితీరు మొదలగు అన్ని సౌకర్యాలు ప్రత్యక్షంగా పరిశీలించారు బాలబాలికలతో జడ్జిగారు వ్యక్తిగతంగా మాట్లాడి వసతి గృహాలలో బాల బాలికలకు అందుతున్న ఆహారము మరియు వసతి సౌకర్యాల గురించి ఆరా తీశారు సీతంపేటలోని గవర్నమెంట్ ట్రైబల్ ఆశ్రమం హై స్కూల్ బాయ్స్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ స్కూల్ ఫర్ గర్ల్స్ ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ హై స్కూల్ ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ మినీ గురుకులం ఫర్ గర్ల్స్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ బాయ్స్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ఫర్ బాయ్స్ మరియు హడ్డుబంగిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో జడ్జిగారు ఆశ్రమంలోని వార్డును వంట చేసేవారు టీచింగ్ సిబ్బంది అందరితో వ్యక్తిగతంగా మాట్లాడి పిల్లలకు అందుతున్న వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ బి సూర్యనారాయణ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి మంగవేణి ఏఎంవో కోటి బాబు జి సి డి ఓ రాములమ్మ హెడ్మాస్టర్ లిల్లీరాణి ఇతర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది బాలబాలికలు పాల్గొన్నారు.

# అవినీతి, మోసం, అధికార పక్షం అండ - అదానీ చరిత్ర

గుజరాత్ మారణ హోమం తర్వాత కాలంలో అదానీ ఇనుమడించిన ఉత్సాహంతో పెట్టుబడులు పెట్టడం మొదలెట్టాడు. అందరూ మోడీని దాదాపు ఒక అంటరాని వ్యక్తిగా బహిష్కరించిన ఆ కాలంలో మోడీని ఒక గొప్ప వ్యక్తిగా మళ్ళీ నిలబెట్టడానికి తోడ్పడ్డాడు. అప్పటినుంచీ వారిద్దరి మధ్య ఒక భాగస్వామ్యం ఏర్పడింది. నాటినుంచీ అది ఇద్దరికీ పరస్పరం తోడ్పడేదిగా, ఒకరినొకరు బలపరుచుకునేదిగా కొనసాగుతోంది.

మోడీ త్వరలో ప్రధాని కానున్నాడన్న వాతావరణం ఏర్పడ్డాక అదానీ సంస్థల అభివృద్ధి తీరు పూర్తిగా వేరే స్థాయికి చేరుకుంది. మోడీని బిజెపి అధికారికంగా తన ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత 12 నెలల కాలంలో అదానీ సంస్థల షేర్ల మార్కెట్ విలువ 65 శాతం పెరిగింది. 2001 నాటికి రూ.3,741 కోట్లుగా ఉన్న అదానీ గ్రూపు సంస్థల టర్నోవర్ 2013-14 నాటికి రూ.75, 659 కోట్లకు పెరిగింది ( 24 రెట్లు)

అదానీ గ్రూపు కంపెనీల షేర్ల విలువ స్టాక్ మార్కెట్‌లో ఒక్కసారి కుప్పకూలిపోవడంతో చుక్కలు కనిపించాయి. హిండెన్‌బర్గ్ రిసెర్చి సంస్థ తన 129 పేజీల నివేదికను బైట పెట్టినప్పటినుంచీ ఇదే పరిస్థితి. అదానీ గ్రూపు సంస్థల రుణాలు ఏ మోతాదులో ఉన్నదీ, పన్నుల ఎగవేతకు ఏ విధంగా విదేశీ అడ్డదారులను తొక్కినదీ ఆ నివేదిక వెల్లడి చేసింది. భారతీయ వ్యాపార దిగ్గజం గౌతమ్ అదానీ ''ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణానికి'' పాల్పడినట్టు హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకటించింది. అందరికీ అందుబాటులో ఉండే సమాచారాన్ని జల్లెడ పట్టి సేకరించిన వివరాలతోబాటు బైటకు పొక్కిన కొన్ని ఇ-మెయిల్స్ ద్వారా దొరికిన సమాచారాన్ని కూడా చాలా శ్రద్ధగా అధ్యయనం చేసిన మీదట ఆ నివేదిక రూపొందింది.

స్టాక్ మార్కెట్‌లో నమోదైన ఏడు కంపెనీలను, వాటికి అనుబంధ సంస్థలుగా ఉన్న 578 కంపెనీలను అదానీ, అతని కుటుంబ సభ్యులు మాత్రమే నిర్వహిస్తున్నారని ఆ నివేదిక ఎత్తిచూపింది. హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడి కాకముందు ఈ కంపెనీలకు అన్నింటికీ కలిపి 20,000 కోట్ల డాలర్ల మార్కెట్ విలువ ఉండేది (రూ.16 లక్షల కోట్ల రూపాయలు). ఒకసారి ఈ నివేదిక వివరాలు అందరికీ వెల్లడి కావడంతో పల్టీలు కొట్టి ఆ విలువ సగానికి సగం ఆవిరైపోయింది. పన్నులను ఎగవేయాలనుకునేవారికి ఆశ్రయం కల్పించే విదేశాలలో తప్పుడు పద్ధతులను అనుసరించడం, స్టాక్ లావాదేవీలలో తిమ్మిని బమ్మి చేసే ఎత్తుగడలను పాటించడం వంటి పనులకు అదానీ గ్రూపు పాల్పడిందని ఆ నివేదిక ఆరోపించింది. అదానీ కంపెనీల డాక్యుమెంట్లను, అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని విశ్లేషించిన మీదట ఆ గ్రూపు కంపెనీలకు రుణభారం చాలా ఎక్కువగా ఉందని, స్టాక్ మార్కెట్‌లో నమోదైన ఏడు కంపెనీలకూ చాలా ఎక్కువ విలువ ఉన్నట్టు చూపించారని నిర్ధారించింది. డొల్ల కంపెనీలను అడ్డం పెట్టుకుని షేర్ల ధరలను ఏ విధంగా పెంచుకుంటూ పోయారో, అలా బూటకపు అధిక ధరల ప్రాతిపదికను ఉపయోగించి ఆ షేర్లను తాకట్టు పెట్టి ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలనుండి రుణాలను ఏవిధంగా పొందారో, ఆ లావాదేవీల ప్రాతిపదికన మార్కెట్‌లో షేర్ల విలువను ఏవిధంగా పెంచుకున్నారో ఆ నివేదిక చాలా వివరంగా తెలియజెప్పింది. మారిషస్, సైప్రస్, యుఎఇ వంటి దేశాలలో ఆ డొల్ల కంపెనీల స్థావరాలున్నట్టు వెల్లడించింది.

నివేదికలో వెల్లడించిన చాలా అంశాలు అప్పటికే ఎవరైనా పొందగలిగే విధంగా అందుబాటులోనే ఉన్నాయి. వాటిని బట్టి అదానీ కంపెనీల లావాదేవీలపై ప్రభుత్వ నిఘా విభాగాలు, నియంత్రణ సంస్థలు నిజానికి విచారణ చేపట్టాలి. కాని అవిధంగా చేయడంలో ఆ ప్రభుత్వ సంస్థలు ఘోరంగా విఫలమయ్యాయి. దాంతో హిండెన్‌బర్గ్ నివేదిక మదుపుదారుల మీద, సాధారణ ప్రజానీకం మీద అధిక ప్రభావాన్ని కనపరచింది.

,ఈ ఉదంతంలో అదానీ గ్రూపు మొదట్లో స్పందించిన తీరు పేలవంగా ఉంది. ''దేశభక్తి'' రాజకీయాన్ని ముందుకు తేవడం, నివేదిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించడం దీనిని సూచిస్తున్నది. 'అదానీ మీద దాడి అంటే ఇండియా మీద దాడి' అన్న తీరులో జరిగిన ప్రచారం ప్రజలను ఏవిధంగానూ సంతృప్తి పరచలేకపోయింది. షేర్ల ధరల పతనం కొనసాగింది. ఆ పతనాన్ని అరికట్టడానికి జోక్యం చేసుకునే క్రమంలో ప్రకటించిన అదనపు షేర్ల అమ్మకం (ఎఫ్‌పిఓ) తేలిపోయింది. అంచనాలకు మించి ఎక్కువగా ఆ షేర్లకు సానుకూల స్పందన వచ్చిందని మొదట్లో ప్రకటించుకున్నా, ఆ తర్వాత వాటి అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించవలసి వచ్చింది. నైతిక విలువలకు కట్టుబడి ఆవిధంగా చేస్తున్నట్టు ప్రకటించుకున్నా అది వాస్తవం కాదు. అదానీ స్వంత ధనంతో ఆ షేర్లను అధిక ధరకు కొనడం, సహచర కార్పొరేట్ సంస్థలు తోడుగా నిలవడంకోసం కొన్ని షేర్లను కొనడం తప్ప సాధారణ మదుపుదారులు ఎటువంటి ఆసక్తినీ కనపరచలేదు. దాంతో వాటి అమ్మకాన్ని రద్దు చేసుకున్నారు. డాలర్లలో అమ్మకానికి పెట్టిన షేర్లను కూడా వెనక్కి తీసుకున్నారు. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలించినప్పుడు అత్యున్నత న్యాయస్థానం పర్యవేక్షణలో ఒక ఉన్నతస్థాయి విచారణను వెంటనే చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం ఔతోంది.

**అదానీ సంపద మూలాలు**

ప్రైవేటు రంగంలో ఓడరేవుల నిర్వహణ రంగంలో అతి పెద్ద కంపెనీగా, విద్యుదుత్పత్తి రంగంలో అతి పెద్ద ప్రైవేటు సంస్థగా ఉన్న కార్పొరేట్ సంస్థకు గౌతమ్ అదానీ అధిపతి. ఇది గాక, బొగ్గు గనులు, ముడిచమురు, సహజ వాయువు, గ్యాస్ పంపిణీ, విద్యుత్తు రవాణా, పంపిణీ, భవన నిర్మాణాలు, మౌలికవసతుల ప్రాజెక్టులు, లాజిస్టిక్స్ (వివిధ రంగాలలో ప్రాజెక్టులు చేపట్టడానికి కావలసిన ఏర్పాట్లన్నీ సమకూర్చడం) అంతర్జాతీయ వాణిజ్యం, విద్య, రియల్ ఎస్టేట్, ఖాద్య తైలాలు, ఆహారధాన్యాలను నిలవ చేయడం, తాజాగా విమానాశ్రయాల నిర్వహణలో దాదాపు గుత్తాధిపత్యాన్ని కలిగివుండడం - ఇవన్నీ అదానీ గ్రూపు సామ్రాజ్యంలో భాగంగా ఉన్నాయి. 28 దేశాలతో 30 రకాల సరుకుల వాణిజ్యాన్ని ప్రస్తుతం ఈ సంస్థలు నిర్వహిస్తున్నాయి.

మోడీ కేంద్రంలో మొదటిసారి అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 2014 నాటికి అదానీ గ్రూపు స్వంత ఆస్తుల విలువ 710 కోట్ల డాలర్లు అని ఫోర్బ్స్ సంస్థ అంచనా వేసింది.

గౌతమ్ అదానీ తన కాలేజీ చదువును అర్ధాంతరంగా ముగించాడు. కొన్నాళ్ళు వజ్రాల వ్యాపారంలో ఆరితేరిన తర్వాత 1981లో అహమ్మదాబాద్‌కు మకాం మార్చాడు. తన బంధువు ఒకరు పివిసి వ్యాపారం ప్రారంభించి నిర్వహించడానికి తోడ్పాటు అందించాడు. 1988లో అదానీ స్పోర్ట్స్ పేర క్రీడా రంగంలో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాడు. దాంతో గుజరాత్‌లో అందరి దృష్టినీ ఆకట్టుకున్నాడు. దాంతోబాటు వివాదాలనూ మూటగట్టుకున్నాడు. ఐతే ఆ వ్యాపారం సైజు చూస్తే ఆ వ్యక్తి భవిష్యత్తులో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ధనవంతుడు కాగలడని ఎవరూ అనుకోరు.

గుజరాత్ లో చెలరేగిన మత మారణహోమం మోడీ రాజకీయ జీవితంలో అత్యంత క్లిష్టమైన ఘట్టం. మోడీని ముఖ్యమంత్రిగా తొలగించాలన్న డిమాండు ముందుకొచ్చింది. అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సైతం ముఖ్యమంత్రిగా మోడీ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. సిఐఐ మోడీ తీరును తీవ్రంగా ఆక్షేపించింది. సరిగ్గా ఆ సమయంలో అదానీ రంగంలోకి దిగాడు. గుజరాత్ పారిశ్రామికవేత్తల సంఘాన్ని నిలువునా చీల్చి పోటీ సంస్థగా 'రిసర్జెంట్ గ్రూప్ ఆఫ్ గుజరాత్' ను ఏర్పాటు చేశాడు. ఈ గ్రూపు ఆధ్వర్యంలో' వైబ్రెంట్ గుజరాత' శిఖరాగ్ర సదస్సును ఏర్పాటు చేయడంలో అదానీ ముఖ్య పాత్ర పోషించాడు. మోడీ చుట్టూ పారిశ్రామికవేత్తలతో కూడిన ఒక బలమైన అభిమానుల బృందాన్ని సమకూర్చడంలో కృతకృత్యుడయ్యాడు. 'గుజరాత్ నమూనా అభివృద్ధి' అనే ఒక కాల్పనిక భావనను ప్రచారంలో పెట్టగలిగాడు. అదే 2014 నాటికి మోడీ విజయం సాధించడానికి ప్రధాన ప్రాతిపదికగా ఉపయోగపడింది.

గుజరాత్ మారణ హోమం తర్వాత కాలంలో అదానీ ఇనుమడించిన ఉత్సాహంతో పెట్టుబడులు పెట్టడం మొదలెట్టాడు. అందరూ మోడీని దాదాపు ఒక అంటరాని వ్యక్తిగా బహిష్కరించిన ఆ కాలంలో మోడీని ఒక గొప్ప వ్యక్తిగా మళ్ళీ నిలబెట్టడానికి తోడ్పడ్డాడు. నానుంచీ వారిద్దరి మధ్య ఒక భాగస్వామ్యం ఏర్పడింది. అప్పటినుంచీ అది ఇద్దరికీ పరస్పరం తోడ్పడేదిగా, ఒకరినొకరు బలపరుచుకునేదిగా కొనసాగుతోంది.

2002 నుండి 2014 మధ్య కాలంలో (మోడీ ప్రధాని అయ్యే వరకూ) అదానీని మోడీ పూర్తి స్థాయిలో బలపరిచాడు. ముంద్రా పోర్టు చుట్టూ 7350 హెక్టార్ల భూమిని చదరపు మీటరుకు ఒక సెంటు చొప్పున రేటు నిర్ణయించి కేటాయించాడు. (18,375 ఎకరాలు, ఎకరా కి రూ.3200 చొప్పున) ఇది తక్కిన పారిశ్రామికవేత్తలకు కేటాయించిన రేటు కన్నా కూడా చాలా తక్కువ. అదే భూమిని అదానీ ఇతరులకి చదరపు మీటర్‌కు 11 డాలర్ల రేటుకు లీజుకు ఇచ్చాడు. ఇది అదానీ ప్రభుత్వానికి చెల్లించిన రేటు కన్నా వందరెట్లు ఎక్కువ. ఇది కాక...ఎస్ఇజడ్ కోసం అదానీ గ్రూపు సేకరించిన వేలాది ఎకరాల భూమికి స్టాంపు డ్యూటీ చెల్లింపు నుండి మినహాయించాడు. ఆ గ్రూపు అన్ని పర్యావరణ నిబంధనలనూ, గిరిజన రక్షణ చట్టాలనూ అడ్డగోలుగా ఉల్లంఘించింది. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నడిచే గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ అదానీకి రూ.70 కోట్లకు పైగా అక్రమ మార్గంలో లబ్ధి చేకూర్చిందని అప్పుడు కాగ్ తప్పుబట్టింది కూడా.

ముంద్రా ఉత్తర భాగం ప్రాజెక్టులో, ఎస్ఇజడ్ లో అక్రమంగా చిట్టడవుల భూములను ఆక్రమించుకున్నందుకు, పర్యావరణాన్ని, స్థానిక జీవ వైవిధ్యాన్ని నాశనం చేసినందుకు అదానీపై యుపిఎ ప్రభుత్వం రూ.200 కోట్ల అపరాధరుసుం విధించింది. కాని దానిని మోడీ నాయకత్వంలోని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. అదానీ ప్రయోజనాలకోసం పర్యావరణ ప్రయోజనాలను బలి చేయడానికి మోడీ ఏ మాత్రమూ వెనుకాడలేదు.

ఇక మోడీ త్వరలో ప్రధాని కానున్నాడన్న వాతావరణం ఏర్పడ్డాక అదానీ సంస్థల అభివృద్ధి తీరు పూర్తిగా వేరే స్థాయికి చేరుకుంది. మోడీని బిజెపి అధికారికంగా తన ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత 12 నెలల కాలంలో అదానీ సంస్థల షేర్ల మార్కెట్ విలువ 65 శాతం పెరిగింది. 2001 నాటికి రూ.3,741 కోట్లుగా ఉన్న అదానీ గ్రూపు సంస్థల టర్నోవర్ 2013-14 నాటికి రూ.75, 659 కోట్లకు పెరిగింది ( 24 రెట్లు).

సి.ఎంగా ఉన్న మోడీ ప్రధాని కానున్నాడన్న అంచనాకే అదానీ ఆస్తులు ఇంత భారీ స్థాయిలో పెరగడం అదానీ-మోడీ కూటమికి, వారి భజన బృందానికి అవసరమైనంత ఉత్సాహాన్ని కలిగించాయని వేరే చెప్పనవసరం లేదు.

# డయాబెటిస్ ముప్పు తగ్గాలంటే.. ఈ ఆహారం కచ్చితంగా తినాలి..!



డయాబెటిస్ ఒకసారి వస్తే జీవితాంతం.. దీనితో బతకాల్సిందే. డయాబెటిస్‌ను సైలెంట్ కిల్లర్ అంటారు. దీర్ఘకాలం రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో లేకపోతే.. గుండె సమస్యలు, కిడ్నీ జబ్బులు, కంటి సమస్యలు, నరాల బలహీనత వంటి సమస్యలు వచ్చే ముప్పు పెరుగుతుంది. అందుకే, ఇది వచ్చిన తర్వాత బాధపడటం కంటే, రాకుండా జాగ్రతపడటం మంచిది. షుగర్ పేషెంట్స్ ముందుగా 'ప్రీ డయాబెటిక్' స్టేజ్‌ను దాటే డయాబెటిక్‌గా మారతారు. రక్తంలో చక్కెర స్థాయిలు నిర్దేశించిన విలువల కన్నా ఎక్కువగా ఉంటే డయాబెటిస్ అంటారు. షుగర్ లెవల్స్ మరీ ఎక్కువగా ఉండకుండా కొంచెం బార్డర్ లైన్‌లో ఉన్నా, లేదా కొద్దిగా ఎక్కువగా ఉన్నా దాన్ని ప్రీ డయాబెటిస్ అంటారు. ప్రీ డయాబెటిస్ స్టేజ్‌లో ఉన్నవారు వారి లైఫ్‌స్టైల్, ఆహారం మీద్ధ శ్రద్ధ వహించపోతే.. డయాబెటిక్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లక్షణాలు ఉన్న వ్యక్తులు.. ఆ తర్వాత స్టేజ్‌ను నివారించడానికి సమతుల్య ఆహారం తీసుకోవాలి.

**ఈ కూరగాయలు తీసుకోండి..** ప్రీ డయాబెటిక్స్.. రోజుకు రెండు రకాల కూరగాయలైనా వారి డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆ కూరగాయలలో ఫైబర్ అధికంగా ఉండేలా చూసుకోవాలి. మొక్కల ఆధారిత ఫైబర్ రక్తంలో చక్కెర పెరగకుండా కడుపు నిండుగా ఉంచుతుంది. కూలగాయలలో పోషఖకాలు పుష్కలంగా ఉంటాయి. మీ రోజువారీ.. ఆహారంలో అరకప్పు ఉడికించిన కూరగాయలు లేదా 1 కప్పు వెజిటబుల్ సలాడ్ తీసుకోండి. వీటిలో ఉప్పు వేసుకోకపోవడమే మంచిది.

కారెట్, క్యాప్సికమ్, బ్రోకలీ, ఆకుకూరలు, కాలే వంటి కూరగాయలు తీసుకోండి.

**ఈ కూరగాయలు తక్కువగా తీసుకోండి..** మీ ఆహారంలో బంగాళదుంపలు, చిలగడదుంపలు, మొక్కజొన్న, గుమ్మడికాయ వంటి కూరగాయలను.. తక్కువగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్‌లో నాలుగింట ఒక వంతు మాత్రమే తినాలి. వీటిలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**ఈ పండ్లు తినండి..** పండ్లలో సహజమైన చక్కెరలు ఉంటాయి. పండ్లలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. రోజుకు రెండు నుంచి మూడు సర్వింగ్స్ పండ్లు తీసుకోండి. మీ డైట్‌లో బెర్రీ, కివి, పుచ్చకాయ, సిట్రస్ పండ్లు, అవకాడో తీసుకోండి.

**తృణధాన్యాలు తీసుకోండి..** ప్రీ డయాబెటిక్స్ ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మీ ఆహారంలో తృణధాన్యాలు చేర్చుకోండి. తృణధాన్యాలలో ఫైబర్, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. మీ డైట్‌లో ఓట్స్,బ్రౌన్ స్, ఓల్ వీట్, క్వినోవా, రెడ్ రైస్ తీసుకోండి.

**నట్స్, విత్తనాలు తీసుకోవచ్చా..?** నట్స్, విత్తనాలలో ఆరోగ్యకరమైన ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిలో క్యాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయి. ప్రీ డయాబెటిక్స్ నట్స్, విత్తనాలు మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. మీ ఆహారంలో వాల్‌నట్స్, పిస్తా, వేరుశెనగ, పొద్దుతిరుగుడు విత్తనాలు, జీడిపప్పు, బాదం తీసుకోండి.

**ప్రొటీన్ ఆహారం తీసుకోండి..** మీ ఆహారంలో ప్రొటీన్ ఎక్కువగా చేర్చుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. ప్రొటీన్‌లు.. కార్బోహైడ్రేట్లు రక్తప్రవాహంలోకి నెమ్మదిగా వెళ్లేలా సహాయపడతాయి. మీకు డయాబెటిస్ రాకుండా ఉండాలంటే.. ఫ్యాటీ ఫిష్, సీఫుడ్, బీన్స్, పప్పులు. మొక్కల ఆధారిత ప్రొటీన్, గుడ్లు, తక్కువ కొవ్వు ఉన్నపాలు, లీన్ మాంసాలు తీసుకోండి.

# కీళ్ల నొప్పులు తగ్గించే.. మ్యాజికల్ అయిల్స్ ఇవే..!



నొప్పుల కారణంగా చాలా మంది ఇబ్బంది పడుతూ ఉంటారు. శీతాకాలం ముగుస్తోంది.. వేసవి కాలం ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో చాలా మంది కండరాలు, కీళ్ల నొప్పుల గురించి ఎక్కువగా కంప్లైంట్ చేస్తూ ఉంటారు. కండరాల నొప్పి తరచుగా ఛాతీ, ఉదరం, వీపు, అంత్య భాగాలను ప్రభావితం చేస్తుంది. ఈ కాలంలో తరచుగా భుజాలు, మోచేతులు, మణి కట్టు, వేళ్లు, మోకాలు, చీలమండల దగ్గర కీళ్ల నొప్పి ఎక్కు వగా ఉంటుంది. కండరాలు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొం దడానికి.. ఫిజియోథెరపీ, నొప్పి నివారణలు, హాట్ ప్యాక్‌లు వంటి అనేక వైద్య చికిత్సలు ఉన్నాయి. కానీ కొన్నిసార్లు ఇవి కూడా అంతగా ఉపశమనం ఇవ్వవు. కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం ఇచ్చే ఆయిల్స్ గురించి ఆయుర్వేదం.

కీళ్లు కండరాల నొప్పులతో వృద్ధులే కాకుండా పిల్లలు, యువ కులు కూడా బాధపడుతున్నారని డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. లైఫ్‌స్టైల్ మార్పులు, సరైన ఆహారం తీసుకోకపోవడం, శారీరక శ్రమలేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం, పాత గాయం, వాతావరణ మార్పుల కారణంగా ఈ సమస్యలు ఎదురువు తాని అన్నారు. కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం ఇవ్వడానికి ఆయుర్వేదంలో కొన్ని నూనెలు సహాయపడతాయి.

**నువ్వుల నూనె..** కీళ్ల నొప్పులను తగ్గించడానికి మార్కెట్‌లో లభించే బామ్‌లు, నూనెలు, మందులు చాలా ఖరీదు ఉంటాయని, వాటిని ఎక్కువగా వాడితే సైడ్ఎఫెక్ట్స్ ఎదుర్కోవలసి ఉంటుందని డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. మీరు కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులతో బాధపడుతుంటే.. నువ్వుల నూనె అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. నువ్వుల నూనెను వేడి చేసి.. గురవెచ్చగా అయిన తర్వాత.. రోజుకు రెండు సార్లు నొప్పిగా ఉన్న ప్రాంతంలో ఈ నూనెను రాయండి. రాత్రి నిద్రపోయేముందు.. ఈ నూనె రాసుకున్నా మీకు నొప్పుల నుంచి ఉపశమనం పొందండి.

**నారాయణ్ ఆయిల్..** నారాయణ్ ఆయిల్ కీళ్ల , కండరాల నొప్పులకు దివ్యౌషధంలా పనిచేస్తుంది. మీరు నొప్పి నుంచి చౌకగా ఉపశమనం పొందాలనుకుంటే, ఈ నూనె చాలా బాగా పనిచేస్తుంది. నారాయణ్ తైలం, బాలా తైలం సమపాళ్లలో తీసుకుని కొంచెం వేడి చేయండి. రాత్రి నిద్రపోయే ముందు గోరువెచ్చని నూనెను నొప్పిగా ఉన్న చోట.. ఈ నూనెను మసాజ్ చేస్తే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆముదం..** ఆముదాన్ని ఆయుర్వేదంలో గొప్ప ఔషధంగా పరిగణిస్తారు. మీరు నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి, 14 మి.లీ ఆముదంలో ఒక గ్రాము రావి వేరు వేసి చిన్న మంట మీద పెట్టండి. రాత్రి నిద్రపోయే ముందు ఈ మిశ్రమాన్ని నొప్పి ఉన్న చోట రాసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

**అల్లం, వెల్లుల్లి వేసిన నూనె..** నువ్వుల నూనె ఎలాంటి నొప్పినైనా మాయం చేసే గొప్ప ఔషధం. నూవ్వుల నూనెలో శొంఠి, వెల్లుల్లి వేసి బాగా మరిగించాలి. వీటి సారం నూనెలోకి దిగిన తర్వాత మంట ఆఫ్ చేయండి. రాత్రి నిద్రపోయేముందు గోరువెచ్చని నూనెను నొప్పిగా ఉన్న ప్రాంతంలో మసాజ్ చేయండి. మీకు కచ్చితంగా ఉపశమనం లభిస్తుంది.

**ఆముదం ఆకులు..** ఆముదం నూనె వలె.. ఆముదం ఆకు కూడా పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది. మీకు కీళ్ల నొప్పు వేధిస్తుంటే ఆకుకు ఆముదం నూనె రాసి.. చిన్న మంటపై వేడి చేసి నొప్పి ఉన్న పాంతంలో కట్టండి. ఆ తర్వాత కొంత సమయం నడవండి. ఉదయానికి మీ నొప్పి మాయం అవుతుంది.

**కొబ్బరి నూనె..** కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం ఇవ్వడానికి కొబ్బరి నూనె సహాయపడుతుంది. మీరు కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే.. కొబ్బరి నూనెను కొద్దిగా వేడి చేసి, దానిలో కొద్దిగా కర్పూరం పొడి, శొంఠి పొడి వేయండి. ఈ నూనెను మోకాళ్లకు పట్టించి మసాజ్ చేస్తే.. నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

# ఈ టీ తాగితే మతిమరుపు దూరం



చాలా మంది మన దగ్గరి వాళ్ళ బర్త్‌డే, ఇంపార్టెంట్ అకేషన్ డేట్స్ మర్చిపోతుంటారు. కొందరైతే వారికి సంబంధించిన ముఖ్యమైన డేట్స్‌ని మర్చిపోతుంటారు. ఇక ఫోన్ పక్కనే పెట్టి ఇల్లంతా వెతకడం, కళ్ళద్దాలు తలపై పెట్టుకుని వాటికోసం ఊరంతా వెతకడం.. అబ్బబ్బా చెప్పుకుంటూ పోతే బోలేడు ఉంటాయి. ఇలాంటి విషయాలు. మీరు ఇదే కేటగిరీలోకి వస్తారా.. అయితే.. మీ మెమరీని మళ్లీ పెంచుకునే టైమొచ్చిందండి. దానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ మంచి ఫుడ్ తీసుకుంటే చాలు.

మనం కొన్ని మ్యాజికల్ ఫుడ్స్, డ్రింక్స్ తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తిని అమాంతం పెంచుకోవచ్చు.

**నట్స్..** నట్స్.. సూపర్ ఫుడ్స్ అని చెప్పొచ్చు. వీటిలో శరీరంతో పాటు బ్రెయిన్‌కి కావాల్సిన పోషకాలు ఎన్నో ఉన్నాయి. రెగ్యులర్‌గా వీటిని మీరు తింటే కచ్చితంగా మీ సమస్య నుంచి దూరమవ్వొచ్చు. ముఖ్యంగా వాల్‌నట్స్, బాదం, ఎండుద్రాక్ష, ఖర్జూరాలు తినడం చాలా మంచిది.

**నెయ్యి, ఆలీవ్ ఆయిల్..** అదే విధంగా, నూనె ప్లేస్‌లో నెయ్యి, ఆయిల్ వాడడం వల్ల కూడా జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెబుతున్నారు

**కూరగాయలు, పండ్లు..** బ్రెయిన్ హెల్త్‌కి తాజా పండ్లు, కూరగాయాలు చాలా బాగా హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా కాయధాన్యాలు, బీన్స్, పనీర్, పప్పు, జీలకర్ర, నల్ల మిరియాలు కూడా బ్రెయిన్ హెల్త్‌ని కాపాడతాయి. కాబట్టి వీటిని రెగ్యులర్‌గా తినడం మంచిది.

**ఆయుర్వేద మూలికలు..** అదే విధంగా, ఆయుర్వేదంలోనూ కొన్ని మూలకాలు బ్రెయిన్ పవర్‌ని ఇంక్రీజ్ చేస్తాయని చెబుతున్నారు. ఇందులో ముఖ్యంగా అశ్వగంధ వంటివి తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగ్గా మారుతుందని చెబుతున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్ ఫుడ్స్..** అదే విధంగా, బ్రెయిన్ బాగా పనిచేయాలంటే ఆక్సిజన్ అవసరం. కాబట్టిని ఒత్తిడిని తగ్గించి ఆక్సిజన్‌ని పెంచే బ్రీథింగ్ ఎక్సర్‌సైజెస్ చేయడం మంచిది. వీటితో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఫుడ్స్ తీసుకోవడం మంచిది. ఎరుపు రంగు పండ్లు, పుచ్చ కాయలు, టమాటాలు తీసుకోవడం మంచిది. ఇందు లో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి.

**హెర్బల్ టీ..** అదే విధంగా, నీరు తాగడం చాలా మంచిది. వీటితో పాటు హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా మన బ్రెయిన్ హైడ్రేట్ అవుతుందని చెబుతున్నారు నిపుణులు. ఇందులో హింగ్, హల్దీ, అజ్వైన్, తులసి టీలు ఉన్నాయి.

**నిద్రపోవడం..** అదే విధంగా.. మంచి నిద్ర కూడా బ్రెయిన్ బాగా పనిచేసేలా చేస్తుంది. కాబట్టి, కచ్చితంగా ప్రతిరోజూ మంచి నిద్ర ఉండేలా చూసుకోండి. బ్రెయిన్ పవర్‌ని ఇంప్రూవ్ అయ్యేలా చేసుకోండి.

# పాలతో ఎండుద్రాక్ష కలిపి తీసుకుంటే అన్ని రోగాలకు చెక్ పెట్టేయవచ్చు

ప్రకృతిలో మన చుట్టూ లభించే చాలా పదార్థాలు మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంటాయి. ఏవి తింటే మంచిదనేది తెలుసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుంది. ప్రకృతిలో లభించే వివిధ పదార్థాల పోషక విలువలు తెలుసుకుంటే చాలా ప్రయోజనాలుంటాయి.

పాలను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఇందులో ఎండు ద్రాక్ష కలిపితే మరిన్ని ప్రయోజనాలుంటాయి. ఎందుకంటే పాలు, ద్రాక్ష రెండింట్లోనూ పోషక పదార్థాలు చాలా ఎక్కువగా ఉంటాయి. మెరుగైన ఆరోగ్యం కోసం ఈ రెండూ అద్భుతంగా పనిచేస్తాయి.

రోజువారీ జీవితంలో మనం తీసుకునే ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి. ఆహారపు అలవాట్లు బాగుంటే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. లేకుంటే అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. మెరుగైన ఆరోగ్యం కోసం డైట్‌లో పాలు, ఎండుద్రాక్ష చేర్చుకుంటే చాలని..అద్భుత ప్రయోజనాలు కలుగుతాయంటున్నారు వైద్య నిపుణులు. పోషక పదార్థాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్యం ఎప్పటికీ దరిచేరదు.

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే వివిధ రకాల పదార్థాల్లో ముఖ్యమైనవి పాలు, ఎండుద్రాక్ష..ఈ రెండింట్లోనూ పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి. ఎండుద్రాక్షలో హెల్తీ ఫ్యాట్స్, ఫైబర్, కాపర్, ఐరన్, కాల్షియం, పొటాషియం పుష్కలంగా ఉంటే..పాలలో కాల్షియం, ప్రొటీన్లు, విటమిన్ డి అత్యధికంగా ఉంటాయి. అందుకే ఈ రెండూ కలిపి ప్రతిరోజూ తాగితే శరీరంలో పోషక పదార్థాల లేమి తలెత్తదు. ఫలితంగా గంభీరమైన రోగాలు దూరమౌతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**జ్ఞాపక శక్తి:** పాలలో ఎండు ద్రాక్ష కలిపి తీసుకోవడం వల్ల ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యల్ని జయించవచ్చు. ముఖ్యంగా జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మెదడు పనితీరు అద్భుతంగా ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే బుద్ధి వికసితమౌతుంది. రాత్రి పడుకునేముందు పాలలో ఎండుద్రాక్ష కలిపి తాగడం వల్ల మంచి నిద్ర పడుతుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ఇదొక మంచి ఔషధం. రాత్రి పూట వివిధ కారణాలతో నిద్ర పట్టక సతమతమౌతుంటే ఇది మంచి ప్రత్యామ్నాయం.

**ఎముకలకు బలం:** పాలు, ఎండుద్రాక్ష రెండింట్లోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం ద్వారా ఎముకలు చాలా పటిష్టంగా మారతాయి. ఎండుద్రాక్షలో ఉండే బోరాన్ అనే కెమికల్ ఎముకలకు చాలా ఉపయోగకరం. దీనివల్ల కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. ఫ్రాక్చర్ కారణంగా ఏర్పడే గాయాలు తగ్గుతాయి. ఇతర చాలా గంభీరమైన రోగాలకు పాలు-ఎండుద్రాక్ష మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది.

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపర్చడమే కాకుండా మెటబోలిజంను వృద్ధి చేస్తుంది. శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. కోలన్ పనితీరు మెరుగుపడుతుంది. శరీరాన్ని ఎప్పటికప్పుడు డీటాక్సిఫై చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాము. శరీరం మెటబోలిజం వేగవంతమైతే..ఏ రకమైన అనారోగ్య సమస్య రాదు. ఎందుకంటే అన్నింటికీ మూలం జీవక్రియే.



# లివర్, కిడ్నీలకు హాని కలిగేది ఈ పదార్థాలతోనే



సరైన డైట్ ఉంటేనే ఆరోగ్యం ఉంటుంది. చెడు ఆహారపు అలవాట్లు మనిషి ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. కొన్ని రకాల ఆహార పదార్థాలైతే..మీ లివర్, కిడ్నీలకు ప్రమాదకరంగా మారతాయి. వీటిలో ఉంటే అమ్మోనియా ఇందుకు కారణమౌతుంది.

మనం తీసుకునే చాలా ఆహార పదార్థాల్లో అమ్మోనియా ఉంటుందని చాలామందికి తెలియదు. ఆహార పదార్థాల్ని శుభ్రం చేసే ప్రక్రియలో భాగంగా అమ్మోనియో వినియోగిస్తుంటారు. ప్రోసెస్డ్ మీట్, ఫిష్ , ప్రాన్స్‌లో అమ్మోనియా ఎక్కువగా ఉంటుంది. అమ్మోనియా మోతాదు మించితే ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. అమ్మోనియో మోతాదు పరిమితంగా ఉంటే కిడ్నీ, లివర్‌లు వాటిని తొలగించేస్తాయి. కానీ పరిమితి దాటితే మాత్రం ఆ అమ్మోనియానే కిడ్నీ, లివర్ లను డ్యామేజ్ చేస్తుంది. ఫలితంగా జలుబు, దగ్గు సమస్యలు ఎదురౌ తాయి. చర్మంపై ర్యాషెస్ ఏర్పడతాయి. అమ్మోనియా అధికమైతే..శ్వాస పీల్చడంలో ఇబ్బంది ఎదురౌతుంది.

**ఉల్లిపాయలు** : వివిధ రకాల ఆహార పదార్థాల్లో ఉల్లిపాయల్ని విరివిగా ఉపయోగిస్తుంటారు. 100 గ్రాముల ఉల్లిపాయల్లో 0.027 గ్రాముల అమ్మోనియా ఉంటుంది. వాస్తవానికి ఇది చాలా తక్కువ. ఉల్లిపాయల్ని విరివిగా వాడటం వల్ల ఆరోగ్యానికి తీవ్రనష్టం కలుగుతుంది.

**పొటాటో చిప్స్** : ఇందులో అమ్మోనియా అధికంగా ఉంటుంది. ప్యాకెట్ పదార్థాల్లో అమ్మోనియో మరింత ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పొటాటో చిప్స్‌లో అమ్మోనియో స్థాయి 0.024 గ్రాములుంటుంది. చిప్స్ ఎక్కువగా తింటే అమ్మోనియా స్థాయి పెరిగిపోతుంది.

**ప్రోసెస్డ్ మీట్** : ప్రోసెస్డ్ మాంసంలో అమ్మోనియో చాలా అధికంగా ఉంటుంది. ఇందులో అమ్మోనియా స్థాయి చాలా ఎక్కువ. పిజ్జా, శాండ్విచ్, పాస్తా వంటి పదార్థాల్లో ప్రోసెస్డ్ మీట్ ఎక్కువ. సాధ్యమైనంతవరకూ తక్కువ మోతాదులో తీసుకోవాలి.

**పీనట్స్ బటర్** : దాదాపు 100 గ్రాముల పీనట్ బటర్‌లో అమ్మోనియో స్థాయి 0.049 గ్రాములుంటుంది. ఇందులో అమ్మోనియా ఉంటుంది. ఇది శరీరానికి హాని చేకూరుస్తుంది.

**బటర్** : ఇందులో పెద్దమొత్తంలో అమ్మోనియా ఉంటుంది. ఇది శాండ్విచ్, బర్గర్, పిజ్జా, ప్రోసెస్డ్ ఆహారంలో చాలా విరివిగా ఉపయోగిస్తారు. అమ్మోనియా అన్నింటికంటే ఎక్కువగా శాచ్యురేటెడ్ బ్లూ చీజ్‌లో ఉంటుంది.

# బ్లూబెర్రీస్.. తింటే ఆల్ హ్యాపీస్



బ్లూబెర్రీస్ ని కొంతమంది ఇష్టలేకపోవడం వల్ల అవాయిడ్ చేస్తుంటారు. కానీ అవి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలిస్తే మీరు వాటిని అస్సలు విడిచిపెట్టరు.

**బ్లూబెర్రీస్‌తో గుండెకు మేలు** : బ్లూబెర్రీస్ రెగ్యులర్ గా తినే వారికి బీపీ తగ్గి రక్తనాళాలు పని తీరు మెరుగుపడుతుంది. తద్వారా గుండె పని తీరు కూడా మెరుగుపడుతుంది. బ్లూబెర్రీస్ క్రమం తప్పకుండా తినే వారు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం లేదని పలు అధ్యయనాల్లోనూ వెల్లడైంది.

**బ్లూబెర్రీస్‌లో యాంటీఆక్సీడెంట్స్ పుష్కలం** : బ్లూబెర్రీస్‌లో ఆంతోక్యానిన్స్ అంటే యాంటీఆక్సీడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. బ్లూబెర్రీస్ తినడం ద్వారా ఒంటికి చేరే ఈ ఆంతోక్యానిన్స్ యాంటీ ఆక్సీడెంట్స్ క్యాన్సర్, డయాబెటిస్, గుండె సంబధిత జబ్బులను దూరం చేయడంతో పాటు మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది. వయసుతో వచ్చే ఆరోగ్య సమస్యలను కూడా నివారించడానికి ఆంతోక్యానిన్స్ యాంటీ ఆక్సీడెంట్స్ సహాయపడతాయి.

**జీర్ణ క్రియ** : బ్లూబెర్రీస్ క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. బ్లూబెర్రీస్‌లో అధిక మోతాదులో ఉండే ఫైబర్ అందుకు కారణం. రిచ్ ఫైబర్ ఫుడ్ అవడం వల్ల జీర్ణశక్తి పెరగడంతో పాటు మల బద్ధకాన్ని నివారిస్తుంది.

**మెదడు పని తీరు పెంచుతుంది** : పరిశోధనలు చెబుతున్న ఫలితాల ప్రకారం బ్లూబెర్రీస్ రెగ్యులర్‌గా తినే వారిలో జ్ఞాపకశక్తి పెరగడం, ఏకాగ్రత పెరగడం వంటివి స్పష్టంగా కనిపించాయి. బ్లూబెర్రీస్‌లో ఉండే యాంటీ ఆక్సీడెంట్స్ మెదడులో కణాల మధ్య సమన్వయం పెంచడమే అందుకు కారణం. మెదడుపై ఒత్తిడిని తగ్గించడానికి కూడా బ్లూబెర్రీస్‌లోని యాంటీఆక్సీడెంట్స్ ఉపయోగపడతాయి.

**పలు రకాల క్యాన్సర్ జబ్బుల నివారిణి** : బ్లూబెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సీడెంట్స్ వల్ల బ్రెస్ట్ క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ వంటి జబ్బులను నివారించడానికి సహాయపడతాయని పలు పరిశోధనల్లో తేలింది. అయితే, ఈ కోణంలోనే ఇప్పటికీ కొన్ని పరిశోధనలు జరుగుతుండటం గమనార్హం.

ప్రస్తుతం మనం చూస్తున్న నేటి తరం లైఫ్ స్టైల్, జంక్ ఫుడ్ తినడం, స్మోకింగ్ చేయడం, డ్రింకింగ్ వంటి అలవాట్ల వల్ల చాలామంది గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు, డయాబెటిస్ వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే ఆయా వ్యాధులను నివారించే ఆంతోక్యానిన్స్ అనే ఆంటీయాక్సిడెంట్స్ ఈ బ్లూబెర్రీస్‌లోనే అధికంగా ఉండటం వల్ల.. ఇవి తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతైనా మేలు జరుగుతుందని చెబుతున్నారు.

# మానవత్వం చాటిన పరవాడ క్రికెట్ టీం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సీనియర్ .పాత్రికేయులు కీర్తిశేషులు రొంగలి కారునాయుడు కుటుంబాన్ని పరవాడ క్రికెట్ టీం శనివారం పరామర్శించి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రెండు రోజుల క్రితం ఫార్మసిటీ గ్రౌండ్లో పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మసిటీ, రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో రొంగలి కారు నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ టోర్నమెంట్ లో పరవాడ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. ఈ మేరకు పరవాడ క్రికెట్ సభ్యులు వ్యక్తిగతంగా పదివేల రూపాయలను. సమకూర్చి కారు నాయుడు సతీమణి విజయలక్ష్మికి అందజేశారు. పిల్లలకు క్రికెట్ కిట్టును బహుకరించారు. భవిష్యత్తులో కారు నాయుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. లోకేష్, ఎండి. రాజు, క్రికెట్ టీం కెప్టెన్ పి. శ్రీను పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న నగర మేయర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11వ వార్డు కైలాష్ నగర్ లో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మహావిశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో 12 వ వార్డు టీడిపి నాయకులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం తోటగురువు , గణబాబు నగర్ బీటీ ఆర్ నగర్, సూర్య తేజ నగర్, న్యూ శాంతి నగర్ లో ఉన్న పట్టభద్రులను కలిసి... తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు ఓట్ వేసి అధ్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఒమ్మి అప్పలరాజు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు గారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, , 12 వార్డ్ అధ్యక్షులు గాది సత్యం, ఒమ్మి పైడి రాజు , సురాల బ్రహ్మం , డబ్బీరు నాగరాజు , కాగిత గోవింద్ , నమ్మి గణేష్, డి. ఈశ్వర రావ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు కోటప్పకొండ శైవ క్షేత్రాన్ని దర్శించుకున్నరాష్ట్ర టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా పల్నాడు కోటప్పకొండ శైవ క్షేత్రాన్ని గుంటూరు పల్నాడు జిల్లా కోటప్ప కొండ శైవ క్షేత్రంన్ని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ శనివారం దర్శించుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్ర నియోజకవర్గ ప్రజలకు మిత్రులకు అధికారులు కు శివుని ఆశీస్సులు అందాలని ప్రార్థిస్తూ మహాశివరాత్రి శు భాకాంక్షలు జమ్మాన ప్రసన్న కుమార్ అందరికి తెలియజేసారు.టిడ్కో చైర్మన్ మాట్లాడుతూ శివుని దయవలన వచ్చే ఎన్నికలలో ఎప్పటివలే వై సి పి పార్టీ విజయందున్దుబి మోగించి మరల జగన్మోహనరెడ్డి నీ చూడాలని ఆకాంక్షించారు.



# రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను పోలీసులు కాలరాస్తున్నారు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసులు ప్రజలకు వారి పట్ల నమ్మకం పోయే విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ వారి విలువలను తగ్గించుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పోలీస్ యంత్రాంగంపై విరుచుకుపడ్డారు. భారత దేశం రాజ్యముద్ర మూడు సింహ ధరించి రాజ్యాంగం నియమాలు పాటిస్తామని ప్రమాణం చేసి ఉద్యోగాల్లో చేరుతారని అటువంటి అధికారులు ఈరోజు జగన్ రెడ్డి ప్రభుత్వానికి శిరస్సు వంచి కొంతమంది అధికారులు పనిచేస్తున్నారని ఆ రాజ్యముద్ర విలువలు నాశనం చేస్తున్నారని వైసీపీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని నాగ జగదీశ్ మండిపడ్డారు.

జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇదే పోలీసులపై పదే పదే ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేదని వారిని అవమానించి దూషించారని అటువంటి వ్యక్తి పట్ల వారి ఉద్యోగ ధర్మాన్ని కూడా మరిచిపోయి ఊడిగం చేస్తున్నారని రాజకీయ పార్టీలకు రాష్ట్రంలో అన్నింటికీ పోలీసులు ఒకే విధమైన రూల్స్ రెగ్యులేషన్ ఉంటాయని అధికార పార్టీకి ఒకలాగా ప్రతిపక్షాలకు ఒకలాగా ఉండవని రాజ్యాంగం చెబుతున్న చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలం చెందుతున్నారని ప్రజల్లో వారి పట్ల విశ్వాసం కోల్పోతున్నారని ఇటీవల పరిణామాలు పరిశీలించినట్లయితే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర లో అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ నానా యాగి చేస్తున్నారని అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నప్పుడు జడ్ క్యాటగిరి లో ఉన్న వ్యక్తికి కల్పించవలసిన రక్షణ చర్యలలో తూర్పుగోదావరి జిల్లాలో పర్యటనల్లో రక్షణ కల్పించవలసిన పోలీసులు అడ్డంకులు సృష్టించి చంద్రబాబు వాహనానికి ముందు పోలీసులు ధర్నా చేయడం ఒక డివిజనల్ స్థాయి అధికారి పోలీసులను కింద కూర్చొని ఆదేశాలు ఇవ్వడం పోలీసు వ్యవస్థకే కలంకమని మరి ఇంతలాగా దిగిజారిపోయి అధికార పార్టీకి అడుగు మడుగులు ఒత్తుతున్నారని నాగ జగదీష్ మండి పడ్డారు. గతంలో ఏ ప్రభుత్వంలో పోలీస్ యంత్రా ఇంతలా దిగజారి పనిచేయలేదని కొంతమంది అధికారులు వల్ల చెడ్డపేరు వస్తుందని తెలిసినప్పటికీ మంచి పేరున్న పోలీసు అధికారులు మౌనం పాటించడం ఎంత మాత్రం సమంజసంగా లేదని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇకనైనా ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని పోలీసుల పట్ల నమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పెదగదిలి శివాలయంలో మహాశివరాత్రి సంబరాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి సమీపంలో వెలసిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ 22 వ వార్షికోత్సవం పురస్కరించుకొని మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఘనంగా సంబరాలను ఆలయ అధ్యక్షులు దువ్వి తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుండి వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించామని, ఈ సందర్భంగా 15 న శివపార్వతులు తిరువీధి పల్లకి ఊరేగింపు మేళతాళములతో స్వామి గరిడీలు తప్పిడుగులు కోలాటంలు కాళికామాత డాన్సులు భజన, వెయ్యబిందుల నీళ్లతో మహాకుంభాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని 16 న శివపార్వతుల కళ్యాణం మహోత్సవం జరిపించామని అనంతరం కళ్యాణం లో పాల్గొన్న దంపతులకు మధ్యాహ్నం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారని, 18 న మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి అభిషేకం, లింగోద్భవం, తెల్లవారులు భజన కార్యక్రమం చెప్పారు.

19 న రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 20 న సోమవారం మధ్యాహ్నం ఆలయం వద్ద 5000 మందికి భారీ అన్న సంతర్పణ నిర్వహిస్తామని తెలిపారు. బ్రహ్మశ్రీ అపోలు ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ దార్లపూడి లక్ష్మణ శాస్త్రి పర్యవేక్షణలో పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 13 సంవత్సరాలు నుండి ప్రతిరోజు మధ్యాహ్నం 50 మంది పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. విరివిగా ధన వస్తురూపేనా విరాళములు అందజేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడతారని అధ్యక్షులు దువ్వితాతరావు కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యేక్షిస్తున్నారని తెలిపారు.

# శంభో హర హర మహాదేవ శంభో శంకర





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలోని శివాలయాలు హర హర మహాదేవ శంభో శంకర అనే నామస్మరనతో మారుమోగాయి. శివరాత్రి పర్వదినం కావడంతో వేకువ జాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు మొక్కులు చెల్లించుకున్నారు ప్రసాదాలు స్వీకరించారు ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు మహా కాళేశ్వర ఆలయంలో( సాధువుల గుడి) ఉదయం నుండి భక్తుల రద్దీ కనిపించింది .పురాతన దేవాలయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. పాలు,పెరుగులతో స్వయంగా స్వామి వారికి అభిషేకాలను నిర్వహించారు.జోనల్ కమిషనర్ వెంకటరమణ స్వామి వారిని సకుటుంబ సపరివారం గా దర్శించుకున్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు అలాగే సిద్ధి లింగేశ్వర.. బోగలింగేశ్వర ...ఉమా రామలింగేశ్వర... కాశీ విశ్వేశ్వర... ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి మహిళలు ప్రత్యేకంగా స్వామివారిని దర్శించుకున్నారు జాగారాలు చేస్తుండటంతో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు పలుచోట్ల అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. స్థానిక దిబ్బ వీధి నాగేంద్ర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ శివ కళ్యాణం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు.

# వాంబే కాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి సందర్భంగా అన్న సమారాధన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో అనకాపల్లి వాస్తవ్యులు పీలా వెంకట జగ్గారావుగారి కుమారుల ఆర్థిక సహాయంతో ఈరోజు ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీలక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ మెంబర్ 76 వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృత్వంలో అన్నసమారాధన జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు వారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు అన్న సమారాధన లో పాల్గొనడం నా అదృష్టమని 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఈ అద్భుతమైన శివరాత్రి రోజు ఎంతో పవిత్రమైనది అని అన్నారు. మహాశివుని అనుగ్రహం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో పెంటకోట పైడి రాజు, పండూరి రామారావు, పప్పల ఆదిలక్ష్మి, పండూరి సత్యవతి, సావిత్రి, లక్ష్మి, నాగమణి, కవిత, బొబ్బిలి స్వాతి,అరుణ, పొన్నాడ సరోజినీ, తిప్పల స్వాతి,వరలక్ష్మి ,సాజన్ సింగ్,దశరథ్ సింగ్, అనార్కాళీ, పరాకుశం నర్సింగరావు,తదితరులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళ్యాణలోవ జాతర ఉత్సవాల పర్యవేక్షణలో సీఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** చీమలపాడు పంచాయతీ కళ్యాణలోవ మహా శివరాత్రి పురస్కరించుకొని గ్రామం లో వెంచేసి ఉన్నా కళ్యాణ పోతురాజుబాబు, పెద్దింటమ్మ అమ్మవారి జాతర మహోత్సవలు పురస్కరించుకొని మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలు కి రెండు లక్షలు పై బడి భక్తులు వస్తారని అంచనా ఈ నేపథ్యంలో సుమారు 400 వందలు మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ తెలిపారు. ఆలయ ప్రాంగణం లో భక్తులు కు త్వరితంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా బ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో అండర్ బ్రిడ్జి వద్ద కొలువైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాలుల పట్టణ కామాక్షి కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శనివారం మహాశివరాత్రి ఆరాధన ఉత్సవాలలో భాగంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవం ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా సాగి గవరపాలెం కామక్షమ్మ ఆలయము చెరుకుంది. గవరపాలెం కామక్షమ్మ ఆలయము నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు గా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి చేరుకుంటుంది, రాత్రి అండర్ బ్రిడ్జి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి వద్ద శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి అధిక సంచిలో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, గౌరవ అధ్యక్షులు ఎండపల్లి మోహన్ బ్రహ్మాజీ, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునాసనరామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివరాత్రి పూజలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** శివాలయాల్లో శనివారం శివరాత్రి పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు పరవాడ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో తెల్లవారుజాము 4 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థమే భక్తులు పోటెత్తారు. రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్. చల్లా కనకారావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పొతల అప్పలనాయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సద్గురు పాదుకా క్షేత్రంలో శివ పారాయణం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మహా శివరాత్రి సందర్భంగా పరవాడ మండలం గౌతు లచ్చన్న నగర్ పవర్ సిటీ లో సద్గురు పాదుకా క్షేత్రంలో శివ పారాయణం ను శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్టు చైర్మెన్ వివి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొని శ్రీగురు చరిత్ర పారాణయం మరియు శివ పారాయణములు పఠించారు.

గురువులు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పరమాత్ముడైన మహాశివుని అనుగ్రహం అందరిపై వుండాలని,సకల మానవాలి ఆయురారోగ్యాలతో వుండాలని కోరుకుంటూ భక్తులనుద్దేశించి ప్రవచనం చేసి వేధ పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పైల రామారావు మాష్టారు, జెర్రిపోతు అప్పారావు,పైలా జోగినాయుడు, జెర్రిపోతుల మోహన్ కుమార్, జగన్నాథరావు,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రూస్లీ రాజ్ ఒలంపిక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి పతకాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బంగారు,రజత,కాంస్య పతకాలు సాధించిన బ్రూస్లీ రాజ్ ఒలంపిక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో గల బాల భారతి పబ్లిక్ స్కూల్ కి చెందిన విద్యార్థులు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , విశాఖపట్నం జిల్లా పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామం లో రామచంద్రమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన 13 వ ఆంధ్రప్రదేశ్ వాడోకై కరాటే ఛాంపియన్ షిప్-2023 లో బ్రూస్ లీ రాజ్ ఒలంపిక్ మార్షిలార్ట్స్ అకాడమీలో గల బాల భారతి పబ్లిక్ స్కూల్ కి చెందిన 19 మంది విద్యార్థులు కటా మరియు టీమ్ కాటా విభాగాలలో పాల్గొనగా 9 బంగారు పథకాలు & 8 రజత & 8 కాంస్య పతకాలు అనగా మొత్తం 25 మెడల్స్ సాధించారు.. ఈ సందర్భంగా డ్రాగన్ లైన్స్ మర్షలర్ట్స్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ గ్రాండ్ మాస్టర్ కప్ నీ డ్రాగన్ లైన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ శ్రీ సరిపల్లి నూకరాజు గారు బ్రూస్ లీ రాజ్ ఒలంపిక్ మార్షిలర్స్ అకాడెమీ చీఫ్ కోచ్ డాక్టర్.ఎ.అప్పలరాజు.సిహాన్ .గారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ పోటీలలో దాదాపు 13 జిల్లాలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాల భారతి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ గారు శ్రీ డాక్టర్ పద్మజ గారు మాట్లాడుతూ పతకాలు సాధించిన విద్యార్థులను %డ% అకాడమీ గ్రాండ్ మాస్టర్ శ్రీ సిరిపల్లి నూకరాజు గారిని %డ% మాస్టర్ ప్రసాద్ని & బ్రోమ ఫౌండర్ మరియు చీఫ్ కోచ్ డా.అప్పలరాజ.శిహన్ మరియు బి. బి.పి.సి స్కూల్ పి.ఈ.టీ శ్రీ జేమ్స్.సెల్టన్ ని అభినందించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమకు ప్రాంతంలో గల పుణ్యక్షేత్రాలు శివరాత్రి సందర్భముగా భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పారిశ్రామికవాంత వాడలో వేకుజామునుండే భక్తులు ఆలయాలు వద్ద బారులు తీశారు. గాజువాక సనత్ నగర్ కూడా డబల్ రోడ్డు, పెదగంట్యాడ, వుడా కాలనీ, అడుపూరు , అప్పికొండ, దేవాడ, స్టీల్ ప్లాంట్, కూర్మన్నపాలెం, అగనంపూడి, లంకెలపాలెం, అగనంపూడి ఫార్మసిటీ కాలనీ, రాజీవ్ నగర్ , కాపు జగ్గరాజుపేట , తుగ్లం,వడ్లపూడి, విశ్వేశ్వర్ నగర్ శ్రీనగర్, తోకడ, ఆటోనగర్, బీసీ రోడ్డు,కొత్త గాజువాక, జింక్, శ్రీహరిపురం, మల్కాపురం, సిడియా , రాంనగర్, బీహెచ్పీవీ, అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, షీలా నగర్, పరిసర ప్రాంతాలలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హర హర మహాదేవ శంభో శంకర అంటూ మారుమొగింది. ఇందులో భాగంగా సనత్ నగర్,. ఉడా డబల్ రోడ్డు లో వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు పూజ్యం విష్ణు శర్మ ఈ పూజా కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో గత మూడు శతాబ్దాల నుండి మహాశివరాత్రి పర్వదినాన స్వామివారికి యాట విశేష పూజలు చేయడం ఆనవాయితీగా మారిందని తెలియపరిచారు. అంతేకాకుండా స్వామివారికి వేకుజామునుండే పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార , పళ్ళ రసాలు, కొబ్బరి బొండాల మీరు మొదలైన వ్యాలతో స్వామివారికి ప్రీతికరమైనటువంటి ప్రత్యేక అభిషేకాలు జరిగాయని, అనంతరం స్వామివారికి అలంకరణ చేస్తున్నట్లు అలాగే సాయంత్రం హెూమం రుద్రాభిషేకం చైన్ ఉన్నట్లు అనంతరం స్వామివారిని పల్లకి ఊరేగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. అనంతరం స్వామివారికి లక్ష పత్రి పూజ, ద్రాభిషేకం మొదలైన పూజలు రాత్రి ఫన్నీ 12 గంటల వరకు కొనసాగుతాయని, అలాగే ఈ స్వామివారికి గత మూడు శతాబ్దాల కాలం నుండి స్వామివారికి ఏ సంవత్సరం అయితే ఎన్ని లీటర్ల భక్తులచే క్షరాభిషేకం ప్రత్యేకంగా జరిపించడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా 23 లీటర్ల పాలతో భక్తుల చేతుల మీదుగా స్వరాభిషేకం చేయనున్నట్లు తెలియపరిచారు. అలాగే నేటి ఉదయం స్వామివారికి అన్నాభిషేకం చేసి ఆ అన్నంతో వేలాదిమంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం కూడా యటా ఏర్పాటు చేసినట్లు ఈ సంవత్సరం కూడా అన్న సమారాధన చేస్తున్నట్లు, కార్యక్రమానికి కూడా భక్తులు యావన్మంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పూజ్యం విష్ణుశర్మ మరియు పండితులు పూజ్యం.బంగారు శర్మ, దిండి గిరి, ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి రావు, భాస్కర్ రావు తదితర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో బ్రహ్మకుమారీస్ 87వ జయంతి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 72వ వార్డ్ హుడా కాలనీ వినాయక నగర్ లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వవిద్యాలయం 87వ శివ జయంతి శుభ సందర్భంగా జ్యోతిర్లింగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శాంతి అక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి గారు స్టీల్ ప్లాంట్ సిఐ శ్రీనివాస రావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ముఖ్య అతిథి అండి బోయిన లక్ష్మి గారు మాట్లాడుతూ ఈ మహాశివరాత్రి పర్వదినం శివ పరమాత్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ శివరాత్రి 144 సంవత్సరాలకు ఒకసారి శని త్రయోదశి తో కలిసి రావడం మహెూన్నతమైన ఈరోజు వచ్చే ఈ జనరేషన్ లో మనందరం పుట్టటం నిజంగా మనందరికీ అదృష్టం అని శివుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన అక్కయ్య అన్నయ్య లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాత శెట్టిబలిజ గౌడ అధ్యక్షులు అండి బోయిన అప్పారావు, తిప్పల అప్పలస్వామి, అంది బోయిన శ్రీను, కృష్ణ బాయ్, ఈజీ రెడ్డి, వాసు బాయ్ సంతోష్ బాయ్ అక్కయ్యలు అమ్మాయిలు గ్రామవాసులు భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన మహాసేన రాజేష్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజేష్ మహాసేన టీడీపీలో చేరారు.. అధినేత చంద్రబాబు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో దళిత సామాజిక వర్గంతో నిర్వహించిన సమావేశంలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబును తాము వ్యతిరేకించామని.. ఆయన్ను దళిత ద్రోహిగా జగన్ చిత్రీకరించారన్నారు. జగన్ మాటలు విని చంద్రబాబును అపార్థం చేసుకున్నామని.. అయితే నిజమైన దళిత ద్రోహి ఎవరో తెలుసుకోగలిగామన్నారు.

టీడీపీకి 40 ఏళ్ల చరిత్ర ఉందని.. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబును విలన్‌లా చూపించారని రాజేష్ చెప్పుకొచ్చారు. దళితులకు ద్రోహం చేశారని.. బాబాయిని చంద్రబాబు చంపించారని నమ్మించారని.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయన్నారు. చంద్రబాబును అపార్థం చేసుకున్నాం.. జగన్ గెలుపు కోసం పనిచేసామని.. కానీ ఆ తర్వాత అసలు నిజాలు తెలిశాయన్నారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తులకు సన్మానం చేసిన వ్యక్తుల్ని చూశామని.. దళితులకు జరుగుతున్న అన్యాయం గురించి తెలుసుకోగలిగామన్నారు.

# ఏనుగుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో సంచరిస్తున్న ఏనుగుల సమూహాన్ని శాశ్వతంగా జూకి గాని లేదా సంరక్షణ కేంద్రాలు గాని తరలించి ప్రజల ప్రాణ, పంట నష్టాలను తగ్గించాలని కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మ వలస, పార్వతీపురం మండలాల గ్రామ సర్పంచులు కోరారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మ వలస, పార్వతీపురం మండలాల గ్రామ సర్పంచుల సమావేశం శుక్ర వారం జరిగింది. పంట నష్టాలను సకాలంలో చెల్లించాలని, మనుషుల ప్రాణ నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, పంటల బీమా సౌకర్యం కల్పిస్తూ పంటలను దాచుకొనుటకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అటవీశాఖ అధికారుల పైన గ్రామాలలో జరుగుతున్న దాడులకు చింతిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

పంట మార్పులను కోరగా ప్రస్తుతం ఉన్న పంటలు అరటి, చెరుకు, వరి, కూరగాయ పంటల వలన అధిక లాభాలు వస్తున్నాయని వాటిని మార్పు చేయడం వలన నష్టపోతామని తెలిపారు. జిల్లా అటవీ అధికారి జి. ఏ.పి ప్రసూన మాట్లాడుతూ సూచనలను ఉన్నత అధికారులకు ప్రతిపాదిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అటవీ రేంజ్అధికారులు, త్రినాధ రావు, రాజాబాబు, మనికంటేష్, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# టాయిలెట్లకు తాళాలు ... జీవీఎంసీ కమిషనర్‌కు కాంగ్రేగుల ఫిర్యాదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని చిననాలుగురోడ్ల జంక్షన్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం (కూరగాయల బజారు)లో నిర్మించిన టాయిలెట్లు (మరుగుదొడ్లు, మూత్రశాలలు)ను తక్షణం వినియోగంలోకి తీసుకురావాలని మండల వినియోగదారుల మండలి కార్యదర్శి కాంగ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్ ద్వారా జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. నిర్మాణం పూర్తై ఏడాది దాటినా ఉద్దేశపూర్వకంగా జీవీఎంసీ అధికార యంత్రాంగం టాయిలెట్లుకు తాళాలు వేసేసి నిరుపయోగంగా ఉంచడం సిగ్గుచేటన్నారు. నిత్యం రద్దీగా ఉండే మెయిన్‌రోడ్డులో టాయిలెట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో అవసరాల దృష్ట్యా లక్షలాది రూపాయలతో ప్రభుత్వం 2022లో టాయిలెట్లును నిర్మించింది. అయితే టాయిలెట్లు భవనం ప్రారంభోత్సవ నెపంతో ఏడాదిగా తాళాలు వేసేసి నిరుపయోగంగా ఉంచడం సమంజసం కాదన్నారు. అనకాపల్లికి నడిబొడ్డున ఉన్న ఈ జంక్షన్ ప్రధాన వ్యాపార కేంద్రం కావడంతో రూ. కోట్లలో వ్యాపార లావాదేవీలు జరుగుతాయి, బస్టాప్ కూడా ఉంది. ప్రయాణికులు, పాదచారులు, వినియోగదారులతో నిత్యం రద్దీగా ఉంటున్న ఈ ప్రాంతంలో టాయిలెట్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో కూరగాయల బజారు పరిసర ప్రాంతాల్లోను, షాపుల ప్రక్కన రోడ్లుపైనే మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో దుర్గంధపూరితంగా తయారవుతోంది. దీనివల్ల దోమల రోత పెరిగి, అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. స్వచ్ఛభారత్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న జీవీఎంసీ ఈ విషయంలో టాయిలెట్లును వినియోగంలోకి తీసుకురాకుండా మంత్రి గుడివాడ అమర్నాథ్ అనుమతి కోసం నిరీక్షిస్తున్నామని జీవీఎంసీ వర్గాలు చెబుతుండడం ఆక్షేపనీయమన్నారు. ఇదేనా స్వచ్ఛ భారత్ అని ఆయన నిలదీశారు. టాయిలెట్లు వద్ద మహిళలకు, పురుషులకు అని తెలిసేలా చిహ్నాలతో పేర్లు వ్రాయించాలని మండల వినియోగదారుల మండలి కార్యదర్శి కాంగ్రేగుల వెంకటరమణ ఫిర్యాదులో పేర్కొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488